


మా కలం - సామాన్యుడి బలం


# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 39 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శనివారం 8 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

## వేగవంతమైన పనితీరుతో
# సత్వర ఫలితాలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు
- వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం
- గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నాం
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచన



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, - మిగతా3లో



## ట్రంప్‌తో మోదీ
# మీటింగ్ ఫిక్స్

- “ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటన
- ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు”
- విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి
- భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటన



## ఫిబ్రవరి 24 నుంచి
# అసెంబ్లీ సమావేశాలు

- ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలు
- ఈసారి 15 రోజుల పాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- సభకు పూర్తి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని మంత్రులకు చంద్రబాబు సూచన



## నేడే
# ఢిల్లీ ఫలితాలు

- 50 దాకా స్థానాల్లో గెలుస్తాం: బీజేపీ
- ఎగ్జిట్‌పోల్ అంచనాలు తప్పుతాయి.. మళ్లీ మేమే: ఆప్
- పోలైన ఓట్ల జాబితా అప్‌లోడ్‌కు ఈసీ తిరస్కరణ: కేజ్రీవాల్
- ‘ఆపరేషన్ లోటస్’ ఆరోపణలపై

న్యూఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడికానున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడం ద్వారా నాలుగోసారి అధికారంలోకి రానుందా? కమలనాథులు 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారా? అనేది ఆసక్తికరంగా మారింది. కౌంటింగ్ కోసం 19 కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం ఎనిమిది - మిగతా3లో

## జగన్‌పై సోదరి
# షర్మిల మండిపాటు



ఆస్తుల కోసం తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచారు
సాయిరెడ్డితో బలవంతంగా అబద్ధాలు చెప్పించారు
ఏం మాట్లాడాలో 40 నిమిషాలు జగన్ డిక్టేట్ చేశారట
జగన్ నైజాన్ని సాయిరెడ్డి అర్థం చేసుకున్నారు
ఆయన వద్ద పడ్డ బాధలు నాతో చెప్పుకొన్నారు: షర్మిల
అబద్ధాలు చెప్పడం... నిజాలు అని నమ్మించడం జగన్ నైజం

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ

- జమ్మూకశ్మీర్‌లో ఏడుగురు పాక్ చొరబాటుదారుల హతం
- కశ్మీర్‌లో భారత భద్రతా బలగాలకు విజయం
- చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు
- పాక్ ప్రయత్నాన్ని దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం



# వైసీపీ గూటికి శైలజానాథ్

- కూటమి ప్రభుత్వ తప్పులపై నిలదీస్తా.. ప్రజల పక్షాన పోరాడుతా
- వైఎస్సార్‌సీపీలో చేరిన అనంతరం మీడియాతో మాజీ మంత్రి శైలజానాథ్
- జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ మంత్రి శైలజానాథ్
- చంద్రబాబు నిజ స్వరూపం బయటపడుతోంది



స్వర్ణసాగరం అమరావతి


రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులపై నిలదీయడమే కాకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తానని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శైలజానాథ్‌తో పాటు ఏఐసీసీ మెంబర్, అనంతపురం డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి కూడా వైయస్ఆర్‌సీపీలో చేరారు. - మిగతా3లో

# స్వర్ణాంధ్ర-2047కు సహకరించండి

- 15% వృద్ధిరేటు సాధనకు అనుకూల సమయం
- ఇంటికొకరిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దుతాం
- పాలనాపరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా
- అభివృద్ధిలో ముందంజ వేసేందుకు శ్రమిస్తున్నాం
- రీజినల్ గ్రోత్ హబ్‌లుగా అమరావతి, తిరుపతి
- అత్యుత్తమ పాలసీల అమలే ప్రభుత్వ విధానం
- నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు బేరీతో భేటీలో సీఎం
- రాష్ట్రంలో అభివృద్ధికి అవకాశాలపై ప్రజెంటేషన్

స్వర్ణసాగరం అమరావతి

‘వన్ ఫ్యామిలీ.. వన్ ఏఐ ప్రొఫెషనల్.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్..’ లక్ష్యంతో రూపొందించుకున్న స్వర్ణాంధ్ర-2047కు కేంద్ర ప్రభుత్వ సహాయ, సహకారాలు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్ర సచివాలయానికి తొలిసారిగా వచ్చిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీకి సీఎం చంద్రబాబు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయంలో బేరీ బృందం ఆయనతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రాష్ట్ర ఆకాంక్షలపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఇంటికొకరిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఎంటర్‌ప్రెన్యూర్లను తీర్చిదిద్ది 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఏటా 15 శాతం వృద్ధిరేటు సాధించే దిశగా బలమైన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది అనుకూలమైన సమయమని పేర్కొన్నారు. విభజన గాయాలు, గత ఐదేళ్లలో మూలధన వ్యయంపై నిర్లక్ష్యం లాంటి ఇబ్బందుల నుంచి గట్టెక్కి రాష్ట్రం బలపడేందుకు నీతి ఆయోగ్ సహకరించాలని కోరారు. హైదరాబాద్ స్థాయి నగరాన్ని పదేళ్ల క్రితమే వదలుకోవడం, పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడటం, గడిచిన ఐదేళ్లలో మౌలిక వసతుల కల్పన లేకపోవడం ఇబ్బందికరంగా పరిణమించాయని వివరించారు. పాలనాపరంగా ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా అభివృద్ధిలో ముందంజ వేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మూడో అతిపెద్ద సముద్ర తీరం కలిగిన ఏపీలో పోర్టులు, హైవేలతో అతిపెద్ద కనెక్టివిటీ కలిగి ఉందని చెప్పారు. మూడు పారిశ్రామిక కారిడార్లతో తూర్పు ఆగ్నేయాసియాకు రాష్ట్రం గేట్‌వేగా ఉందని వివరించారు. పునరుత్పాదక విద్యుత్, డేటా టెక్నాలజీలో పెట్టుబడులు ఆకర్షించడం అత్యంత సానుకూల అంశాలుగా పేర్కొన్నారు. దేశంలోని నాలుగు గ్రోత్ హబ్‌లలో ఒకటిగా ఉన్న విశాఖ ఎకనమిక్ రీజియన్‌తో పాటు తిరుపతి, అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మలిచేందుకు సహకారం అందించాలని నీతి ఆయోగ్ బృందాన్ని సీఎం కోరారు. - మిగతా3లో







## తమిళనాట
# బీజేపీ ప్లాన్ బీ

- ఎన్నికలకు ఏడాది ముందు నుంచే నయా స్కెచ్..!
- గత ఎన్నికల్లో తమిళనాడులో పాగా వేసేందుకు వేసిన స్కెచ్ పనిచేయక పోవడంతో ఈ సారి నయా స్కెచ్‌తో బీజేపీ ముందుకు వెళుతోందన్న చర్చ
- డిఎంకేని గద్దె దించడమే లక్ష్యంగా.. అయితే నేరుగా లేదంటే ఇండైరెక్ట్‌గా కొట్టేందుకు కమలనాథుల ప్లాన్

మా బలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# తమిళనాట బీజేపీ ప్లాన్ బీ



తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉంది.. కానీ అక్కడ అప్పుడే రాజకీయం రసవత్తరంగా మారింది. గత ఎన్నికల్లో తమిళనాడులో పాగా వేసేందుకు వేసిన స్కెచ్ పనిచేయక పోవడంతో ఈ సారి నయా స్కెచ్‌తో బీజేపీ ముందుకు వెళుతోందన్న చర్చ మొదలైంది. డిఎంకేని గద్దె దించడమే లక్ష్యంగా.. అయితే నేరుగా లేదంటే ఇండైరెక్ట్‌గా కొట్టేందుకు కమలనాథులు ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. డీఎంకేని గద్దె దించేందుకు అవసరమైతే ప్లాన్ బీని కూడా బీజేపీ సిద్ధం చేసుకుందన్న టాక్ వినిపిస్తోంది.

తమిళనాడులో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుంటాయి. 2021లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా రెండున్నర ఏళ్ల తర్వాత గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. అధికారంలో ఉన్న పార్టీకి ఎంపీ సీట్లు అనుకూలంగా కొన్ని సార్లు, ప్రతిపక్షం కూటమికి అనుకూలంగా పలు సందర్భాల్లో తీర్పునిచ్చిన పరిస్థితి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉన్నట్లు కనిపించినా.. అంచనాలను మించి అధికార డీఎంకే స్వీప్ చేసేసింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట సత్తా చాటాలని బిజెపి చేసిన రెండు ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, బీజేపీ రెండూ కలిసి పోటీ చేయగా.. రెండు పార్టీలకూ ఈ పొత్తు నష్టమే కలిగించింది. బీజేపీతో పొత్తు కారణంగానే తాము తీవ్రంగా నష్టపోయినట్లు అన్నాడీఎంకే చీఫ్, మాజీ సీఎం పళనిస్వామి బహిరంగ వ్యాఖ్యలు చేశారు.

దీంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యేక కూటమి ఏర్పాటు చేసి బరిలోకి వెళ్లినా ఫలితం దక్కలేదు. దేశంలో ఎక్కడా లేని విధంగా శతాధిక పార్టీలు ఉన్నాయి తమిళనాట.. ఒక్కో కూటమిలో పదికి పైగా పార్టీలు ఉండడం సర్వసాధారణం. మినిమిమ్ ఐదు పార్టీలు కూడా కలిసి కూటమిగా ఎన్నికల బరిలో తలపడుతుంటాయి. ఎన్నికలన్నాక కూటములు.. కూటమి అన్నాక పార్టీలు ఉండడం సహజం.. అనేక ఈక్వేషన్స్ తో మరిన్ని పార్టీలతో కలిసి వెళ్ళక తప్పదు ఒక్కోసారి.. తమిళనాట ఒక్కసారి కాదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది. తమిళనాట పార్టీల పేర్లలో ద్రవిడ అన్న పదం సెంటిమెంట్ గా ఉంటుంది. ఒకప్పుడు ద్రవిడ వాదం బలంగా ఉన్న తమిళనాట రాజకీయ పార్టీలు ఇప్పుడు కూడా తమ అవసరాల కోసం ఆ సెంటిమెంట్‌నే కొనసాగిస్తున్నాయి. దశాబ్దాల పాటు కరుణానిధి నేతృత్వంలో నడిచిన డీఎంకే, జయలలిత లీడ్ చేసిన అన్నాడిఎంకే, ఆ తర్వాత ఆ ఇద్దరు లేని ఆ పార్టీలు కూడా పొత్తులతో కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగిన పరిస్థితి. రాజకీయంగా కాస్త విభిన్నమైన పరిస్థితి ఉన్న తమిళనాడులో గట్టిగా కొట్టాలనేది బిజెపిని చాలా కాలం నుంచి ఊరిస్తోంది. 2014 లో కన్యాకుమారి ఒక్క స్థానంలో గెలిచింది. అయితే 2019లో బోణి కూడా కొట్టలేకపోయింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బిజెపి విజయం సాధించింది. ఆతర్వాత బిజెపి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టింది. ఐపీఎస్ అధికారి అన్నామలై వి.ఆర్.ఎస్ తీసుకుని పార్టీని లీడ్ చేస్తున్నారు. ద్రవిడ వాదం బూచిగా చూపించి రాజకీయం చేస్తున్నాయి అంటూ ద్రవిడ వాద పార్టీలపై పోరాటం, హిందూత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అన్నామలై సక్సెస్ అయ్యారన్న డిస్కషన్ జరిగినా సీట్లు మాత్రం రాబట్టలేకపోయింది. దీంతో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా కొట్టాలి అనేది బిజెపి ప్లాన్.. ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 10 శాతం, ఎడిఎంకె కు 20 శాతం ఓట్లు వచ్చాయి.. తాజాగా నటుడు విజయ్ స్థాపించిన టీవీకేని కలుపుకుని కూటమిగా ముందుకు వెళ్లాలని బిజెపి భావిస్తోంది. అలాగే వన్నియార్ సామాజిక వర్గం ఓట్లు అధికంగా కలిగిన పీఎంకెతో పాటు మరికొన్ని పార్టీలతో జాతకట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఒకవేళ 2021లో బిజెపి %-% అన్నాడీఎంకె అలయన్స్ ఫెయిల్ అవడం ఉదాహరణగా చూస్తే మాత్రం ఈసారి ఆ కలయిక మంచిది కాదన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. అలాంటప్పుడు బిజెపి ప్లాన్ బి వ్యూహాన్ని అనుసరిస్తున్నట్టు తెలుస్తోంది. డీఎంకేకి వ్యతిరేకంగా ఒక బలమైన కూటమిని ఏర్పాటు చేసి తద్వారా అధికారంలోకి ఆ కూటమిని తీసుకురావాలనేది ఆలోచన.. అయితే ఆ కూటమిలో బిజెపి ఉండదు. డీఎంకే, అన్నాడీఎంకే కూటములకు దూరంగా ఉండే పార్టీలతో జతకట్టి బీజేపీ బరిలో నిలిచి.. నటుడు విజయ్ టీవీకే పార్టీతో పాటు అన్నాడిఎంకేలో మూడుగా విడిపోయిన పళనిస్వామి, పన్నీరు సెల్వం, శశికళ అందరిని ఏకతాటిపైకి తెచ్చి బలమైన సామాజిక వర్గం ఓట్లు అధికంగా కలిగిన పార్టీలకు కూటముగా ఏర్పాటు చేసి డీఎంకే అధికారంలోకి రాకుండా చూడొచ్చన్న ఆలోచనలో కూడా బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది.

తద్వారా బిజెపి నేరుగా అధికారంలోకి రాకపోయినా ఆ తర్వాత వచ్చే 2029 పార్లమెంట్ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమి అధికారంలో ఉంటే తమకు కలిసి వస్తుందన్న లోతైన వ్యూహంలో బీజేపీ ఉన్నట్టు ఆ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ కూటమితో కలిసి దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్న డిఎంకే.. బిజెపికి ఎప్పుడూ వ్యతిరేకంగానే ఉంటుంది. గతంలో కూడా జయలలిత బిజెపికి బీ టీం అన్నట్లుగా వ్యవహరించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకే కాకుండా అన్నాడీఎంకే తమిళనాడులో అధికారంలోకి వస్తే పరోక్షంగా అది తమకు కలిసి వచ్చే అంశంగానే బిజెపి భావిస్తూ వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి.

# రాతపూర్వకంగా స్పందిస్తాం



**న్యూఢిల్లీ:** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తామని, దేశవ్యాప్తంగా ఒకేలా తాము అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తామని తెలిపింది.

**రాహుల్ ఏమన్నారు?**

మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ శుక్రవారంనాడు మీడియా సమావేశంలో ఆరోపించారు. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాహుల్ మాట్లాడుతూ, విపక్ష పార్టీలన్నీ కలిసి మహారాష్ట్ర ఎన్నికల్లో పోరాడాయని, ఈ ఎన్నికలకు సంబంధించి కొంత సమాచారం మీడియా దృష్టికి తెస్తున్నమని అన్నారు. ఓటర్లు, ఓటర్ల జాబితాను తాము సమగ్రమంగా అధ్యయనం చేశాయమని, పలు అవకతకవలు జరిగినట్టు కనుగొన్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరిగాయని, ఈ 5 నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా, కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల జనాభా కంటే మహారాష్ట్రలో ఎక్కువ ఓటర్లు ఎలా వచ్చారని ప్రశ్నించారు. మహారాష్ట్రలో అకస్మాత్తుగా కొత్త ఓటర్లను సృష్టించారని ఆరోపించారు. తాము పదేపదే ఈసీకి విజ్ఞప్తులు చేసినా పట్టింకోలేదన్నారు. మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు తమకు ఇవ్వాలని ఈసీని కోరినట్టు రాహుల్ చెప్పారు. తద్వారా కొత్తగా చేసిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా అర్థమవుతుందన్నారు. ఎంత మందిన ఒక బూత్ నుంచి మరో బూత్‌కు ఎందుకు బదిలీ చేశారో, ఎంతమది ఓటర్లను తొలగించారనే తెలుస్తుందని చెప్పారు. ముఖ్యంగా దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన చాలా మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం, వేరే బూత్‌లకు బదిలీ చేయడం చేశారని రాహుల్ ఆరోపించారు. తాము పదేపదే దీనిపై ఈసీకి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఏదో తప్పిదం జరగడమే ఈసీ స్పందించకపోవడానికి ఏకైక కారణమని ఆరోపించారు. తాను ఎలాంటి ఆరోపణలు చేయడం లేదని, స్పష్టంగా గణాంకాలు మీడియా ముందుంచుతున్నానని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు హైడ్రామా




ఫలితాలు కూడా రాబోతున్నాయ్! ఈ చిన్న గ్యాప్‌లోనూ ఢిల్లీ దద్దరిల్లుతోంది. ఒకరిపై మరొకరు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తీవ్ర ఆరోపణలకూ దిగుతున్నారు. ఇక తాజాగా ఢిల్లీలో నడుస్తున్న హైడ్రామా ఫలితాలపై ఇంకాస్త ఆసక్తిని పెంచాయి. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు శుక్రవారం హైడ్రామా కొనసాగుతోంది. తమ ఎమ్మెల్యే అభ్యర్థులను బీజేపీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందనే ఆప్ ఆరోపణలు కాకరేపాయి. 16 మంది ఆప్ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు.. బీజేపీ ఆఫర్ చేసిందని.. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు ఆరోపించారు. దాంతో.. నిగ్గదేల్చాలని బీజేపీ డిమాండ్ చేయడం మరింత హీట్ పెంచింది. భారతీయ జనతా పార్టీ పై మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు..

**అసలేం జరిగిందంటే..**


అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు.. గురువారం మాట్లాడుతూ.. తమ అభ్యర్థులను బీజేపీ కొనేందుకు యత్నించినట్టు ఆరోపణలు గుప్పించారు. ఆపరేషన్ లోటస్ ప్రారంభించారంటూ విమర్శించారు. ఇప్పటిదాకా 16 మందికిపైగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్ కాల్స్ వెళ్లినట్లు లెక్కతో సహా చెబుతున్నారు ఎంపీ సంజయ్ సింగ్. ఒక్కొక్కరికి 15 కోట్లు ఆఫర్ చేస్తున్నట్లు బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ ఫిర్యాదుతో ఆప్ బేరసారాల ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా.. ఆ వెంటనే.. ఏసీబీ అధికారుల బృందం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లింది. అంతకు ముందే ఆప్ అభ్యర్థులు అంతా అక్కడకు చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దర్యాప్తునకు హాజరుకావాలని ఏసీబీ బృందం నోటీసులు సైతం ఇచ్చింది. ఇక.. కేజ్రీవాల్ ఇంట్లో ఏసీబీ దర్యాప్తుపై ఆప్ న్యాయవాదులు ఆందోళనకు దిగారు. ఏసీబీ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఏ రూల్ ప్రకారం కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు వచ్చారని ప్రశ్నించారు. కేజ్రీవాల్ ఇంట్లోకి ఏసీబీ రావడం చట్టవిరుద్ధం అన్నారు. దర్యాప్తు సంస్థలను కొందరు కామెడీగా మార్చేస్తున్నారని ఆరోపించారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్. ఇప్పటివరకు 16 మందికి పైగా ఆప్ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్లు వచ్చాయన్నారు. బీజేపీ కొనుగోలు వ్యవహారంపై ఏసీబీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సంజయ్‌సింగ్.కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి.. ఫలితాలకు కొన్ని గంటల ముందు.. రాజకీయం మరింత హీటెక్కింది..

## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్



**న్యూఢిల్లీ:** ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు. "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు. భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. "చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్ర, టెక్నాలకీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ



**ఢిల్లీ:** జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం సుమారు 12 మంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. కృష్ణా ఘాటీ సెక్టార్ వద్ద ఏడుగురు పాక్ ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. భారత సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆకస్మిక దాడికి పాల్పడ్డారు. దాడి చేసి కృష్ణా ఘాటీ సెక్టార్‌లోకి ప్రవేశించేందుకు యత్నించారు. అయితే వారి చొరబాటు ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఆకస్మిక దాడి చేసిన పాక్ ఉగ్రవాదులపైకి ఎదురుకాల్పులు జరిపారు. ఈ దాడుల్లో ఏడుగురు ఉగ్రవాదులు మృతిచెందారు. మరోవైపు జమ్మూకాశ్మీర్ పూంచ్ జిల్లాలోని బత్తల్ సెక్టార్‌లో ల్యాండ్‌మైన్ పేలి ఐదుగురు పాక్ ఉగ్రవాదులు మరణించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి భారత వైపునకు ఉగ్రవాదులు కంచె దాడుతున్న సమయంలో మందుపాతర పేలింది. ఓ ఉగ్రవాది ల్యాండ్‌మైన్ మీద కాలివేయడంతో ఈ సంఘటన జరిగిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదుల వద్ద ఐఈడీ కూడా ఉందని ల్యాండ్‌మైన్‌తోపాటు ఐఈడీ కూడా పేలిపోయినట్లు వెల్లడించారు. భారత్?లోకి ఉగ్రవాదులు ప్రవేశించకుండా ఇండియన్ ఆర్మీ.. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద వివిధ ప్రాంతాల్లో ల్యాండ్ మైన్లు ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే అక్రమంగా ప్రవేశిస్తున్న ఉగ్రవాదులు మృతిచెందినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీని పాక్ కశ్మీర్ సంఘీభావ దినంగా పాటిస్తోంది. ఈ సందర్భంగా భారత్ లో చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నించారు. జమ్మూకశ్మీర్ లోని పూంచ్ సెక్టార్ లో కృష్ణా ఘాటి వద్ద టెర్రరిస్టుల చొరబాటు యత్నాన్ని భారత జవాన్లు భగ్నం చేశారు. ఉగ్రవాదులు చొరబడేందుకు వీలుగా భారత సైన్యం దృష్టి మరల్చేందుకు పాక్ బోర్డర్ యాక్షన్ టీమ్ (బీఏటీ) కాల్పులకు తెగబడింది. ఓ భారత సైనిక పోస్టుపై కాల్పులు జరిపింది. ఈ కాల్పులను భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది. ఈ ఘటనలోనే ఏడుగురు పాకిస్థానీలు హతమయ్యారు. మృతుల్లో పలువురు అల్ బదర్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వారు ఉన్నట్టు భావిస్తున్నారు.

## అమెరికా బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు: విదేశాంగ శాఖ

**అక్రమ వలసదారులపై అమెరికా కఠిన వైఖరి**

**104 మంది భారతీయులను వెనక్కి పంపిన అగ్రరాజ్యం**

**సంకెళ్లతో వెనక్కి పంపించడంపై భారత్ ఆందోళన తెలియజేశామన్న విదేశాంగ శాఖ**

అమెరికా బహిష్కరణకు గురైన వారి తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల తరలింపులో భాగంగా ఇదివరకే 104 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపింది. ఈ నేపథ్యంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో ఎంతమంది ఉన్నారనే విషయాన్ని విదేశాంగ శాఖ వెల్లడించింది. అదే సమయంలో, భారతీయులను సంకెళ్లతో తరలించిన అంశంపై కూడా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ విషయమై అమెరికా వద్ద తమ ఆందోళనను తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

# నేడే ఢిల్లీ ఫలితాలు

-మొదటిపేజీ తరువాయి

గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఈనెల 5వ తేదీన పోలింగ్ జరగ్గా 60.54n ఓటింగ్ నమోదైంది. తమ పార్టీ దగ్గర దగ్గరగా 50 సీట్లు కైవసం చేసుకోవడం ద్వారా అధికారంలోకి వస్తుందని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పుతాయని, కేజ్రీవాల్ ఆధ్వర్యంలో మరోసారి తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆప్ చెబుతోంది. మరోవైపు.. ప్రతి అసెంబ్లీ స్థానంలో పోలింగ్ బూత్‌ల వారీగా పోలైన ఓట్ల జాబితాతో కూడిన ఫామ్ 17సీ డాటాను అ?ధికారిక వెబ్‌సైట్లో పెట్టాలని తాము పదే పదే ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసినా తిరస్కరించిందని ఆప్ అధినేత కేజ్రీవాల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే పారదర్శకత కోసం ప్రతి బూత్‌లో పోలైన ఓట్ల వారీగా వివరాలను వెల్లడించేందుకు తమ పార్టీ తరఫున ప్రత్యేకంగా పోర్టల్‌ను ఏర్పాటు చేశామని ఎక్స్‌లో వెల్లడించారు. ఇక.. బీజేపీ నేతలు తమ పార్టీకి చెందిన 16మంది ఎమ్మెల్యేలను కమలదళంలోకి చేరాలని, ప్రలోభపెట్టారని ఇందుకు రూ.15 కోట్లు ఇవ్వజూపారని కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై బీజేపీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు శుక్రవారం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీచేశారు.

మీ కలం - సామాన్యుడి బలం
RNI No: APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు

-మొదటిపేజీ తరువాయి

తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు.
పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు.

### ఎవరినీ తక్కువ చేయం...

"టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల




సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు

ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. .

### మంత్రులకు ర్యాంకులు...

కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు.
ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారథి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

# జగన్‌పై సోదరి షర్మిల మండిపాటు

**అమరావతి**

'నాయకుడికి క్యారెక్టర్, క్రెడిబిలిటీ' ఉండాలి అని సుద్దులు చెప్పిన వైఎస్ జగన్‌కే విలువలు, విశ్వసనీయత లేవని ఆయన సోదరి, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. సొంత తల్లి, చెల్లి, మేనకోడలు, మేనల్లుడికి వెన్నుపోటు పొడిచారని... నీచుడని మండిపడ్డారు. ఆస్తుల కోసం సొంత తల్లిపైనే కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డికి ఇష్టంలేకపోయినా, ఆయనపై ఒత్తిడి తెచ్చి... తనను తిట్టించారన్నారు. "జగన్ క్యారెక్టర్ ఖాళీ సీసాలాంటిది. ఆయన క్యారెక్టర్ సున్నా" అని తేల్చేశారు. శుక్రవారం బెంగళూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న షర్మిల మీడియాతో మాట్లాడారు. "జగన్‌కు విశ్వసనీయత, విలువలు ఏమాత్రం లేవు. నీతులు చెబుతారు కానీ పాటించరు. వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు చెప్పుకొని జగన్ అధికారంలోకి వచ్చారు. వైఎస్ ఆశయాలనే కాలరాశారు" అని విమర్శించారు. చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డిని చంపించింది అవినాశ్ రెడ్డే అని సీబీఐ చెప్పిన తర్వాత కూడా... ఆయనను తన పక్కన కూర్చోబెట్టుకున్నారని ఆక్రోశించారు.

### సాయిరెడ్డితో భేటీలో...

వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం విజయసాయిరెడ్డి హైదరాబాద్‌లోని లోట్‌సపాండ్‌లో షర్మిలతో భేటీ అయినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ఆమె ఇప్పుడు ధ్రువీకరించారు. సాయిరెడ్డితో జరిగిన సమావేశంలో చాలా విషయాలు చర్చకు వచ్చాయని షర్మిల చెప్పారు. "జగన్ సొంత తల్లి మీద కేసు పెట్టించారు. నిజాలు వెల్లడిస్తూ ఆయన కుట్రను నేను బయటపెట్టాను. అయితే... అవన్నీ అబద్ధాలని చెప్పాలంటూ సాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారు. ఆయనే స్వయంగా సాయిరెడ్డికి ఫోన్ చేసి... ప్రెస్‌మీట్ పెట్టాలన్నారు. అందుకు ఆయన నిరాకరించినా... జగన్ ఒప్పుకోలేదు. ఆస్తుల్లో ఇద్దరు బిడ్డలకూ సమానవాటా ఉందని మా తండ్రి జీవించి ఉన్నప్పుడే సాయిరెడ్డి చెప్పారు. తనను వదిలేయాలని సాయిరెడ్డి వేడుకోవడంతో వైవీ సుబ్బారెడ్డితో మాట్లాడించారు. ఆ తర్వాత మళ్లీ సాయిరెడ్డి మీద జగన్ ఒత్తిడి చేశారు.



తనకు ఇష్టంలేదని, కుదరదని సాయిరెడ్డి చెప్పినా జగన్ వినిపించుకోలేదు. సాయిరెడ్డి మాట్లాడాల్సిన అంశాలన్నీ స్వయంగా జగన్ నోట్ ఇచ్చారట! ఏం మాట్లాడాలో 40 నిమిషాలు డిక్టేట్ చేశారట" అని షర్మిల వివరించారు. జగన్ నైజం ఏమిటో విజయసాయిరెడ్డి అర్థం చేసుకున్నారని... ఈ విషయాలను ఆయన చెబుతుంటే తనకు చాలా బాధేసిందని, కన్నీళ్లు వచ్చాయని అన్నారు.

### ఇంత దిగజారడమా...

వైఎస్ కుమారుడై ఉండి ఇంతలా దిగజారాలా అని జగన్‌పై షర్మిల మండిపడ్డారు. "క్యారెక్టర్‌లేని జగన్... క్యారెక్టర్ మీద డైలాగులు చెబుతున్నారు. ఆ పదానికి అర్థం కూడా ఆయనకు తెలియదు. తననువదిలేయాలని బతిమలాడిన సాయిరెడ్డిపై ఒత్తిడి చేయడమేనా క్యారెక్టర్?" అని నిలదీశారు. సొంత మేనల్లుడు, మేనకోడలి ఆస్తిని కాజేయాలని జగన్ చూశారని ఆరోపించారు. 'మీరు చేసిన కుట్రలేమిటో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఆస్తుల కోసం జగన్, ఆయన భార్య ఎంత దిగజారిపోయారో బైబిల్ ముందు కూర్చుని ఆలోచించాలి. అబద్ధాలు ఆడకూడదంటూనే జగన్ అబద్ధాలు చెబుతారు. అవే నిజాలని నమ్మించే ప్రయత్నం చేస్తారు" అంటూ జగన్‌పై ధ్వజమెత్తారు.

### ఇదేనా క్రెడిబులిటీ...

వైఎస్ బీజేపీకి వ్యతిరేకమని... ఇప్పుడు అదే బీజేపీతో జగన్ అక్రమ సంబంధం పెట్టుకున్నారని షర్మిల అన్నారు. వైఎస్ జలయజ్ఞం ప్రాజెక్టులు మొదలు పెట్టాగా... వాటిని ఆరు నెలల్లో పూర్తి చేస్తానని జగన్ ప్రకటించారని గుర్తుచేశారు. క్రెడిబిలిటీ ఉంటే ప్రాజెక్టుల జగన్ ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. " నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలతో ఆడుకున్నప్పుడు క్రెడిబిలిటీ ఏమైంది? రుషికొండను తొలచి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టినప్పుడే ఆయన విశ్వసనీయత పోయింది. ఆయనకు క్రెడిబులిటీ లేదు. డబ్బు ఉందనే అహంకారం మాత్రం ఉంది" అని విమర్శించారు.

# ఇక పవన్ ఎఫెన్స్...

**కాకినాడ :** జనసేన అధినేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం మౌనంగానే ఉంటున్నారు. గత ఏడాది జులై నెలలో మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన ఎక్కువగా తనకు కేటాయించిన శాఖలపైనే ఫోకస్ పెట్టారు. గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ వంటి విషయాలపై ఆయన సమగ్రంగా అధ్యయనం చేశారు. తన శాఖలో ఏమేం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. కూటమి కలసికట్టుగా ఉంటేనే విజయం సాధ్యమవుతుందని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందులో భాగంగానే ఏ విషయంలోనూ ఆయన జోక్యం లేదు. కొన్ని అంశాల్లో మాత్రమే ఆయన స్పందించి వదిలేసినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పాజిటివ్ గా రియాక్ట్ అయ్యారు... తొలుత తిరుమల లడ్డూపై ఆయన సనాతనధర్మం కోసం ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. విజయవాడ కనకదుర్గ గుడి మెట్లను శుభ్రంచేశారు. తిరుమల కొండను కాలినడకన ఎక్కారు. ఈ అంశం గత ప్రభుత్వంలో జరిగిన కల్తీకి వ్యతిరేకంగా ఆయన చేసింది. అయితే తర్వాత ఆయన రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టింగ్ లపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖపై అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే తాను హోం శాఖ తీసుకుంటానని హెచ్చరించారు. కించపరుస్తూ పోస్టింగ్ లు పెట్టిన వారిని పోలీసులు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని బహిరంగంగానే ఆరోపిచండంతో కూటమిలో కలకలమే రేగింది. ముఖ్యమంత్రి శాంతిభద్రతల వ్యవహారాలను చూస్తుండటంతో చంద్రబాబు ను లక్ష్యంగా



చేసుకుని కామెంట్స్ చేశారని ప్రత్యర్థుల సంబరపడ్డారు. కానీ ఆ వివాదానికి చంద్రబాబు సుతిమెత్తంగా సరిదిద్దారు.. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కూడా పవన్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ బియ్యం సరఫరా అవుతున్నాయని తెలిసి అక్కడకు వెళ్లి సీజ్ ది షిప్ అని ఆదేశించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో తమ కూటమి ప్రభుత్వం ఏ మేరకు ప్రయత్నిస్తుందో చేతల్లోనే ప్రజలకు చూపించగలిగారు. వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పేదలకు అందాల్సి ఉండగా దానిని అక్రమంగా స్మగ్లర్లు విదేశాలకు తరలించడాన్ని కొంత నిలిపివేయడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత పల్నాడుకు వెళ్లి సరస్వతి భూముల వద్ద పరిశీలించి అక్కడి రైతులకు అండగా ఉంటానని చెప్పారు. తర్వాత సరస్వతి భూములను ప్రభుత్వం రద్దు చేసింది. ఇలా వరసగా ఒక్కొక్క సమస్యను పోరాడుతూ దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతుండటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు పార్టీని బలోపేతం చేయడానికి మార్చి నెల నుంచి ఇక పర్యటనలు చేపట్టాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని తెలిసింది. మార్చి నెలలో జనసేన ప్లీనరీ పితాపురంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ప్లీనరీ ముగిసిన తర్వాత పవన్ కల్యాణ్ పర్యటన రోడ్ మ్యాప్ ను రూపొందించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమకుపట్టులేని ప్రాంతాల్లో అంటే రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనే ఎక్కవగా పర్యటనలు చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు సమాచారం.అక్కడ తిరిగి వైసీపీ అక్కడ బలోపేతం కాకుండా ముందుగానే అక్కడ జనసేనను పటిష్టం చేయాలన్నఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసింది.

## వైసీపీ గూటికి శైలజానాథ్

-మొదటిపేజీ తరువాయి

అనంతరం శైలజానాథ్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ నాయకత్వంలో పని చేస్తూ, ఎన్‌డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుని ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించుకున్నాను. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా, పేదలకు వైద్య విద్య దూరం చేస్తున్నారు. గతంలో జగన్‌గారు విద్యా రంగంలో చేసిన అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టింది. రాయలసీమ జిల్లాల్లో రైతుల కష్టాలను కూడా చంద్రబాబు ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదు. వారి తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామని సాకే శైలజానాథ్ వెల్లడించారు. కాగా, సాకే శైలజానాథ్ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి 2004, 2009 లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కొంతకాలం పాఠశాల విద్యా శాఖ మంత్రిగా కూడా పని చేశారు. వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. శైలజానాథ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చంద్రబాబు నిజ స్వరూపం బయటపడుతోంది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అనేక మంది మా పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ తలారి రంగయ్య, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ వేంపల్లి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు



ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఇక, ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

## మరో వివాదంలో చిక్కుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు..

అమరావతి: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరో వివాదంలో చిక్కుకున్నారు. కొలికపూడి వేధింపులు తాళలేక దేవిడ్ అనే టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేశాడు. పార్టీ కోసం కష్టపడిన తనని అక్రమ కేసులతో ఎమ్మెల్యే వేధిస్తున్నారంటూ బాధితుడు నిన్న (గురువారం) ఆత్మహత్యకు యత్నించాడు. ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. తనను ఏ విధంగా ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నారో చెబుతూ వీడియో రికార్డు చేసిన అనంతరం పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు దేవిడ్‌ను చికిత్సనిమిత్తం హుటాహుటిన విజయవాడకు తరలించారు. అయితే బాధితుడి సెల్ఫీ వీడియో బయటకు రాకుండా కొలికపూడి గురువారం రోజున అందరినీ బెదిరించాడంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఇప్పటికే వరస వివాదాలతో అధిష్ఠానానికి కంటిలో నలుసుగా కొలికపూడి తీరు మారింది. కాగా, గతంలోనూ పలు వివాదాల్లో చిక్కుకున్న ఎమ్మెల్యే కొలికపూడిపై టీటీపీ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. టీటీడీ క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరుకావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయినా ఎమ్మెల్యే తీరులో మాత్రం మార్పు రాలేదు.

## స్వర్ణాంధ్ర-2047కు సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

**పది ప్రధాన సూత్రాలకు ప్రాధాన్యం**

విజన్-2047లోని పది ప్రధాన సూత్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇండస్ట్రియల్ కారిడార్లు, స్కిల్లింగ్ హబ్‌లు, స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల బలోపేతంలో ఏపీ ప్రభుత్వం, నీతి ఆయోగ్ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. నదుల అనుసంధానం, పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సీ పోర్టులు, ఎయిర్ పోర్టులు ఉన్న తిరుపతి, చెన్నై, నెల్లూరును ట్రై సిటీగా తీర్చిదిద్దితే ప్రగతి పరుగులు పెడుతుందని చంద్రబాబు అన్నారు. అన్ని రకాల రవాణా కనెక్టివిటీ ఉన్న ఈ మూడు నగరాల మధ్య అభివృద్ధికి అత్యద్భుత అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జీనోమ్ వ్యాలీలో ఇప్పుడు 700 కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని, అదే స్ఫూర్తితో రాష్ట్రంలోనూ అత్యుత్తమ పాలసీలు అమలు చేయాలనేది కూటమి ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రజా రవాణా సంస్థలో ఉన్న 11వేల డీజిల్ బస్సుల స్థానంలో ఈవీ బస్సులు ప్రవేశపెట్టడంతో పాటు, అన్ని ఆర్టీసీ బస్టాండ్లపై రూఫ్ టాప్ సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుచేసే యోచన ఉన్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

**ఎయిమ్స్ పురోగతిపై సమీక్ష**

నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ సుమన్ బేరీ శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్‌ను సందర్శించారు. ఎయిమ్స్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, సంస్థ సాధించిన పురోగతిని సమీక్షించారు. వైద్య విద్య, రోగుల సంరక్షణ సేవలపై ఆయనకు అధికారులు నివేదిక సమర్పించారు. ఓపీడీ నమోదు ప్రక్రియ, రోగులు వేచి ఉండే ప్రాంతాలు, రేడియేషన్, ఆంకాలజీ బ్లాకులను బేరీ పరిశీలించారు. మంగళగిరి ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతెమ్ శాంతా సింగ్, అడ్మినిస్ట్రేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ కల్నల్ శశికాంత్ తుమ్మా, అధికారులు పాల్గొన్నారు.

**మీలాంటి నాయకుల వల్లే ప్రజల జీవితాలు మారతాయి**

**చంద్రబాబును ప్రశంసించిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు**

సీఎం చంద్రబాబుపై నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ ప్రశంసలు కురిపించారు. 30ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర గవర్నర్‌గా చేసిన రంగరాజన్‌తో కలిసి నాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును కలిసిన విషయాన్ని బేరీ గుర్తు చేసుకున్నారు. దేశంలో చాలామంది సీఎంలు ఉన్నా సంస్కరణలను అనుకూలంగా మార్చుకుని ప్రజలకు మేలు చేసిన నాయకుడు మీరేనని ప్రశంసించారు. వాజపేయి హయాంలో నాటి సంస్కరణలను అందిపుచ్చుకుని తీసుకొచ్చిన పాలసీలు ప్రజల జీవితాలను మార్చేశాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు అమలు చేసిన ప్రతి పాలసీ, ప్రతి సంస్కరణ తర్వాత కాలంలో దేశం పాటించిందని బేరీ వ్యాఖ్యానించారు. ఐటీకి ప్రోత్సాహంతో పాటు ఎయిర్‌పోర్టులు, ప్రైవేటు విద్యుత్తు ప్లాంట్లు, పీపీపీ పద్ధతిలో రోడ్లు వంటి అనేక ఆవిష్కరణలకు నాంది పలికారని ప్రశంసించారు. భవిష్యత్తు అవసరాలను గుర్తించి ఆలోచనలు, పాలసీలు అమలు చేసిన నాయకుల వల్లే ప్రజల జీవితాలు మారతాయని, సంస్కరణలు అందిపుచ్చుకున్న ఫలితాలు ఉమ్మడి ఏపీలో కనిపించాయని బేరీ పేర్కొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ప్రభుత్వ కళాశాలలో సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు.

**నాగలాపురం -స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 07:**

నాగలాపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 44వ వార్షికోత్సవాలు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల మాజీ ప్రధానోపాచార్యులు సుబ్బారావు,చెంగల్రాయులు,మండల విద్యాశాఖ అధికారి బాబయ్య పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు.శుక్రవారం స్థానిక వ్యాపారస్తుల కళ్యాణ మండపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న సీనియర్ ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఇంటర్ విద్య పునాది వంటిది అన్నారు. ఇటు సాధారణ విద్య,అటు సాంకేతిక విద్యలు అభ్యసించడానికి ఇంటర్ విద్య పూర్తయిన తర్వాతనే



వీలవుతుందన్నారు.అయితే ఇంటర్ విద్యకు సంబంధించి అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని వాటి మూలాన్ని అవగాహన చేసుకోవాలన్నారు.ఎంతో శ్రమించి వారి పిల్లలను తల్లిదండ్రులు చదివిస్తారన్నారు. కానీ తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నట్టు గుర్తు చేశారు.ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థులు విద్య నభ్యసిస్తే భవిష్యత్తు బంగారు బాటవుతుంది అన్నారు.ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటినుంచి అయిన పాఠ్యాంశాలపై దృష్టి సారించి చదువుకుంటే ఉత్తమ ఫలితాలకు డోకా ఉండదన్నారు.అందువల్ల ప్రతి విద్యార్థి పట్టుదల క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇంటర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.అపరంజి రాజుకు అభినందనలు తెలిపిన మండల నాయకులు

**నాగలాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 07:**



నాగలాపురం మండలం వైఎస్ ఆర్సిపి ఆవిర్భావం మండల అధ్యక్షుడిగా ఎస్.అపరంజి రాజు కొనసాగుతూనే ఉన్నారు.ఈ సందర్భంగా గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి మండల అధ్యక్షుడిగా అపరంజి రాజు ను నియమిస్తూ ఆదేశాలను విడుదల చేశారు.నేపథ్యంలో అపరంజి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి,సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి.రాజేషకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఈ క్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదురై,వెంబక్కం ఎంపీటీసీ రాజా,వైయస్ఆర్టియుసి మండల అధ్యక్షుడు ఏలుమలై,ఆనందయ్య,వార్డ్ నెంబర్ ఉదయ్ కుమార్,చిరంజీవి, అలగేషన్,కులాశేఖర్,ధనరాజు,లోకేష్ కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో శాలువ కప్పి సీట్లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఎస్ఐ అవార్డు గ్రహీత విశ్వనాథ నాయుడుకి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభినందన శుభాకాంక్షలు

### ఉత్తమ ఎస్ఐకు ఎమ్మెల్యే సన్మానం...

**బుచ్చినాయుడు కండ్రిగ: ఫిబ్రవరి7 (స్వర్ణ సాగరం)**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకలలో భాగంగా జిల్లాలో పలువురు ఎస్ఐలను ఉత్తమ ఎస్సైలుగా ఎంపిక చేసి ఎస్పీ హర్షవర్ధన్ రాజు, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది... ఇందులో భాగంగా బుచ్చి నాయుడు కండ్రిగ స్థానిక ఎస్సైగా పనిచేస్తున్న విశ్వనాథ నాయుడుకి ఉత్తమ ఎస్ఐగా అవార్డు రావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎస్సై విశ్వనాథ నాయుడుకి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వనాథ నాయుడు కి ఉత్తమ ఎస్సై ప్రశంసా పత్రం రావడం చాలా సంతోషంగా ఉందని. ఆయన ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని కోరుకున్నారు. అలాగే మండలంలో శాంతిభద్రతలు పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కందేరి కార్తీక్ నాయుడు, రామనాథం, కుమార్, భాస్కర్ ఇతర నాయకులు పాల్గొన్నారు

## నూతన తాసిల్దార్ బాధ్యతలను స్వీకరించిన ఆర్. జయంతి

**గుడిపాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 7**



గుడిపాల మండలంలో తాసిల్దార్ గా పనిచేస్తున్న జి చంద్రశేఖర్ రెడ్డి ని చిత్తూరు అర్బన్ కు బదిలీ చేయడంతో, యాదమరి మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న టువంటి ఆర్ జయంతి ని గుడిపాల ఇంచార్జ్ తాసిల్దారుగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బదిలీ చేయగా నూతన తాసిల్దార్ బాధ్యతలను స్వీకరించి బాధ్యతలను చేపట్టి న ఆర్. జయంతి ని వి.ఆర్.ఓ లు వీ.ఆర్.ఏ లు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఘన స్వాగతం పలికి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు, తాసిల్దార్ బాధ్యతను స్వీకరించిన జయంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను ప్రతి సిబ్బంది మా దృష్టికి తీసుకువచ్చి సమస్యలను సకాలంలో పరిష్కరించటానికై కృషిచేసి సహకరించాలని కోరారు.

## వెంకన్నపాలెం మత్స్యకార పాలెం గ్రామ కాపుల నియామకం



### గ్రామ పాలనకు వీలుగా 12 మందితో కమిటీ

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 8**

మండలంలోని వెంకన పాలెం లో శుక్రవారం గ్రామ కాపుల నియామకం ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరుపుకొని 12 మంది సభ్యుల ద్వారా కమిటీ ఏర్పాటు చేసుకున్నారు

పెద్ద కాపు పామంజి రామయ్య నడిమి కాపు కొండూరు వెంకటరమణయ్య చిన్న కాపు అక్కయ్యగారి ఆదెయ్యలను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారుఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన గ్రామ కాపులు సభ్యులుగ్రామాభివృద్ధికితమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ కాపుల ఎంపికలోపెద్దలు మత్స్యకార పేటం గారి వెంకటేశ్వర్లుముత్యాల మహేంద్ర పామంజి రామకృష్ణక్రియాశీలక పాత్ర పోషించారు

## ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులను రెఫర్ చేయకండి

### సొసైటీ పదవి ప్రమాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 07**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులను రెఫర్ చేయొద్దని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వైద్యులను కోరారు.శుక్రవారం సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో హట్టహాసంగా జరిగింది.ముఖ్య అతిథులుగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం,జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సుందర్ రామిరెడ్డి,లోకయ్య రెడ్డి,బాల సుందరం రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులకు సంబంధించి సుఖప్రసవం అయ్యేలా చూడాలన్నారు. అంతే తప్ప చిన్నపాటి సమస్యలతో డెలివరీ కేసులను రెఫర్ చేస్తే ప్రజా ఆరోగ్య సేవలు పట్ల ప్రజల్లో నమ్మకం పోతుందన్నారు.ఈ విషయంలో వైద్యులు సమన్వయంతో పనిచేసి డెలివరీ కేసులు సంఖ్య పెరిగేటట్లు చూడాలన్నారు.అయితే ప్రస్తుతం ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్,ఇతర పారామెడికల్ సిబ్బంది భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.డెలివరీ కేసులు రెఫర్ చేయడం వల్ల ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితి పేద రోగులకు వస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.ప్రజారోగ్యం అనేది విస్తృతమైన,బహుళ విభాగ రంగమన్నారు.ఆరోగ్య రంగానికి





ప్రతి ఏడాది ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నట్టు పేర్కొన్నారు.ఇప్పటికే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకొని రోగులకు వైద్యం చేయాలన్నారు.అలాగే ఆస్పత్రి సొసైటీ కమిటీ సభ్యులు కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ ఇక్కడ సమస్యలను పరిష్కరించాలన్నారు. అవసరమైతే ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి వైద్య సేవలను మెరుగుపరచాలన్నారు.దీంతోపాటు ప్రభుత్వం ద్వారా విడుదలవుతున్న హెచ్డిసి నిధులను వినియోగించి ఆరోగ్య సేవలకు పెద్దపీట వేయాలి అన్నారు.అంతకు మునుపు ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్గా ఎమ్మెల్యే ఆదిమూలం నేతృత్వంలో సభ్యులుగా హేమభూషణం,శోభ,దనేష్ కుమార్ తదితరులతో వైద్యాధికారి డాక్టర్ సురేష్ పదవీ ప్రమాణం చేయించారు.అనంతరం పలువురు నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సొసైటీ సభ్యులకు సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలు తెరపైకి వచ్చాయి.108 వాహనం అందుబాటులో లేకపోవడంతో దీనిపై జిల్లా కోఆర్డినేటర్తో ఎమ్మెల్యే ఆదిమూలం ఫోన్లో మాట్లాడారు.రెండు రోజుల్లో వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే గతంలో శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో ఓ కంపెనీ అందించి మరమ్మతు గురైన అంబులెన్స్ను పూర్తిస్థాయిలో బాగు చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు .అనంతరం ఆస్పత్రిలోనే పలు వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులకు ఎమ్మెల్యే ఆదిమూలం రొట్టెలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చంద్రన్,సుహేల్,హెడ్ నర్స్ రమాగౌరీ, టిడిపి నాయకులు మురళి (చికెన్ చిన్ను),శశి మోహన్ నాయుడు,జడేరి బాబు, సుబ్రహ్మణ్యం రాజు,శివానందం,ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణ,రమణ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్క రైతు ఏపీ.ఏ.ఎఫ్ తప్పనిసరిగా చేయించుకోవాలి



**గుడిపాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 7**

గుడిపాల మండల రైతులు అందరూ తప్పనిసరిగా ఏపీ ఏ ఎఫ్ ఆర్ (ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్) నందు వారి యొక్క భూమి వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నప్పుడు వారికి 16 నంబర్ల ఐడి ఇవ్వబడుతుంది, ఈ ఐడి పొందిన రైతులకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ పథకాలు అన్నదాత సుఖీభవ, పీ.ఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ పథకము లు వంటివి పొందడానికి అవకాశం ఉంటుంది, ఈ ఐడి చేసుకోని రైతులు ముందు మునుపు ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారు కాబట్టి ప్రతి ఒక్క రైతు విధిగా 1బి అడంగల్ ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ ఫోన్ నెంబర్లను వెంటబెట్టుకుని సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ ఐడీలు పొందగలరని మండల వ్యవసాయ అధికారి మాధవి ఓ ప్రకటనలో తెలిపారు.

## పోలవరం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే నా ధ్యేయం.. చిర్రి బాలరాజు

**పోలవరం ఫిబ్రవరి 7( స్వర్ణ సాగరం )**



రెండు రోజుల పాటు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో "జనవాణి"కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు సేకరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ని కలిసి నిర్వాసిత ప్రాంతాలలో ఉన్న సమస్యలను వివరించడం జరిగింది.అడిగిన వెంటనే వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు ఎన్డియంటి సభ్యుల పర్యటన గోదావరి వరద ప్రాంతాల్లో పర్యటన,ప్రజల అభిప్రాయలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ సెక్రటరీ శ్రీ మల్లికార్జున నాయక్ ఐఏఎస్ కలిసి గిరిజన గ్రామాలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.


## వరిపంటను పరిశీలించిన డాక్టర్ సంధ్యారాణి



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 7**

బంగారుపాళ్యం మండల పరిధిలోని చీకురుపల్లి గ్రామంలో చిత్తూరు ఏరువాక కేంద్రం నుంచి డాక్టర్ సంధ్యారాణి వరి పంటను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు అధిక యూరియా వేయడం వలన తెగుళ్లు ఎక్కువగా సోకే అవకాశం ఉందని తెలియజేసారు ప్రస్తుతం వరి పంట అగ్గి తెగులు నివారణ ట్రై సైక్లోజోల్ అనే మందును లీటర్ నీటికి 0.6 గ్రాములు కలుపుకొని పిచికారీ చేసుకోవాలని తెలిపారు లేదా కానుగా మైసిన్ అనే మందును 2.5 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపద్మిని ఏ డి ఏ జిల్లా రైతు వనరుల కేంద్రం చిత్తూరు, వ్యవసాయ విస్తరణ అధికారి సాధారయ్య, వి హెచ్ ఏ మూర్తి, వి ఏ ఏ అనిల్ గ్రామ రైతులు పాల్గొన్నారు

## బహిరంగ ప్రదేసాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు





**సీఐ జయచంద్ర**

**స్వర్ణ సాగరం ఏర్పేడు :-**

ఏర్పేడు మండలం కోబాక పంచాయతీ పరిధిలోని ఈరోజు ఉదయం బహిరంగ ప్రదేశాలలో కొందరు ఆకతాయిలు మద్యం సేవిస్తూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు ఈరోజు ఉదయం పోలీస్ స్టేషన్ సిఐ జయ చంద్ర చొరవతో తమ స్టేషన్ సిబ్బంది కలిసి పారిశుద్ధ్య కార్మికుల సాయంతో మద్యం బాటలను ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడమే కాకుండా హెచ్చరిక బోర్డును నిర్మించారు ఇవే కాక మండలంలో పలు గ్రామాలకు వెళ్ళు రహదారుల్లో గాని బహిరంగ ప్రదేసాలల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును మద్యం బాబులకు మాస్ మార్నింగ్ ఇవ్వడం జరిగింది.

# బాల్య వివాహాల నిరోధక కమిటీ నియామకం



కాణిపాకం ,ఫిబ్రవరి 7 స్వర్ణ సాగరం

బాల్యవివాహాల నిరోధక కమిటీ నియామకం .కాణిపాకం గ్రామపంచాయతీ కార్యాలయం నందు కిషోరి వికాసం లో భాగంగా కాణిపాకం గ్రామ సర్పంచ్ కె యస్ శాంతి సాగర్ రెడ్డి ఆధవర్యంలో సర్పంచ్ ని కమిటీ ఛైర్పర్సన్ గా పంచాయతీ కార్యదర్శి కుసుమకుమారి, ఎంపీటీసీ లీలజ సుధీర్, వార్డు సభ్యురాలు మౌనిక, వీఆర్వో, సంఘమిత్ర, ఏఎన్ఏమ్, అంగన్వాడీ కార్యకర్త, స్కూల్ టీచర్ , వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా పోలీసు కమిటీ సభ్యులు గా బాల్యవివాహాల నిరోధక కమిటీ నీ ఏర్పాటు చేసి సమావేశాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సమావేశం లో బాల్య వివాహాలు నియంత్రించటానికి ముందస్తు జాగ్రత్తలు, చైల్డ్ లేబర్, బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి, కారణాలు తెలుసుకొని బడికి తిరిగి వెళ్ళేలా అవగాహన కల్పించటం మొదలైన వాటిని చర్చించటం జరిగినది.

# డోర్నకల్ పట్టణంలో నూతన శ్రీ వీరభద్ర దంత వైద్యశాల ప్రారంభం.



### పట్టణాలకు దీటుగా మెరుగైన వైద్యాన్ని అందిస్తాం.

### - దంత వైద్యశాల డాక్టర్లు శరత్ మహేష్.

స్వర్ణసాగరం డోర్నకల్, ఫిబ్రవరి 07

గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్యం అందజేయాలనే ప్రధాన లక్ష్యంతో శ్రీ వీరభద్ర దంత వైద్యశాలను ప్రారంభించడం జరిగిందని దంత వైద్య నిపుణులు శరత్,మాలోత్ మహేష్, అన్నారు.శుక్రవారం డోర్నకల్ పట్టణంలో శ్రీ వీరభద్ర నూతన దంత వైద్యశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్లు శరత్, మాలోత్ మహేష్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజవర్గ కేంద్రంతో పాటు చుట్టుప్రక్కల ఉన్న మారుమూల గిరిజన తండాల ప్రజలకు పట్టణాలకు దీటుగా మెరుగైన వైద్యాన్ని అందించాలని ఉద్దేశంతో సేవ దృక్పథంతో అందరికీ అందుబాటులో ఉంటామన్నారు. అన్ని రకముల దంత సమస్యలకు సంబంధిత వైద్యాన్ని అందిస్తామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐ బి రాజేష్ నాయక్, కురవి పట్టణ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, రాజేందర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మెండజోల్ నులిపురుగుల మాత్రలు పంపిణీ



పూతలపట్టు స్వర్గసాగరం ఫిబ్రవరి 7

పూతలపట్టు మండల వైద్యాధికారిణి ప్రవీణ చేతుల మీదుగా ఎంపీడీవో నాగరాజుకి ఆల్మండోజోల్ టాబ్లెట్లు ఇవ్వడం జరిగింది. ఈనెల 10 వ తేదీ నుంచి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్య క్రమం సందర్భంగా పూతలపట్టు లో కార్యక్రమం చేపట్టారు డాక్టర్ ప్రవీణ , మెడికల్ ఆఫీసర్, ఆల్మండ్ జోల్ పోస్టర్స్,పాంప్లేట్స్ ను విడుదల చేసారు. డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ ఈ ఆల్మండోజోల్ టాబ్లెట్లు చిన్నపిల్లల నుంచి 19 సంవత్సరాల వయసు వరకు వయసుకు తగ్గ మోతాదులో ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్స్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో ఆశ వర్కర్ల ద్వారా ఈ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మరియు ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎం లు ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

# రేపు పూతలపట్టు మండల దళిత నాయకుల సమావేశం

### పూతలపట్టు మండల ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలకి జై భీమ్

పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 7

ఏప్రిల్ 14 వ తేదీన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకొనుటకు మరియు తగిన ప్లానింగ్, కార్యాచరణ చేసుకొనుటకు మండల ప్రజల సలహాలు సూచనలు తీసుకొని జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకొనుటకు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమమునందు పాలు పంచుకోవాలని కోరుతూ అంబేద్కర్ భవనం నందు 9 వ తేదీ నా ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగు కార్యాచరణ సమావేశానికి ఆహ్వానం పలుకుతున్నాము , దయచేసి మీ గ్రామాలను ప్రజలకి తెలియజేసి విచ్చేయవలసినదిగా, పూతలపట్టు మండల దళిత నాయకులు కోరుతున్నాము

# కళ్యాణ మండప పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆది మూలం

సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 07

సత్యవేడు పట్టణంలోని వారపు సంత స్థలంలో ప్రారంభమైన టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరిశీలించారు.శుక్రవారం తహసిల్దారు సుబ్రహ్మణ్యం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం తదితరులతో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది.నిర్మాణ పనులు,స్థలానికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇటు తెలుగు గంగ డిఈ శ్రీహరి అటు టిటిడి అధికారులతో చర్చించారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులు సూచించారు.ఇక్కడ కళ్యాణ మండపం నిర్మాణం కోసం గత మూడేళ్లుగా తాను అవిశ్రాంతంగా పోరాడానన్నారు.ఈ క్రమంలో కళ్యాణ మండప నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులు మంజూరు చేసినట్టు ఆయన గుర్తు చేశారు.ఈ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో ఉన్న నిరుపేదలు అతి తక్కువ ఖర్చుతో వివాహాలు ఇతర శుభకార్యాలు నిర్వహించుకోవడానికి వీలవుతుందన్నారు. అనంతరం కళ్యాణ మండపం పునాది తవ్వకాల్లో అడ్డుగా ఉన్న తాగునీటి పైప్లైన్ ను తొలగించి వేరేచోటకు మార్చాలని టిటిడి అధికారులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టికి తీసుకెళ్లారు.దీంతో పైపులైను వేరే చోటుకు మార్చడానికి చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ను పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్ను కోరారు. అనంతరం పెండింగ్లో పడ్డ ఉద్యానవన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురళి,( చికెన్ చిన్న)శశిమోహన్ నాయుడు,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల త్రాగునీటి దాహార్తి తీర్చిన పంచాయితీ పాలకులు

### త్రాగునీటి బోరు ను ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి

### టిడిపి మండల ఉపాధ్యక్షురాలు రుద్రరాజు ప్రసూనమ్మ

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 07:

మండలంలోని ఆర్మేనిపాడు పంచాయితీ పరిధిలోని మొండికట్ట రాజుపాలెం గిరిజన కాలనీలో పంచాయతీ సర్పంచ్ పోలయ్య, ఉప సర్పంచ్ గుంటమడుగు సుకుమార్ రాజు లు త్రాగునీటి బోరు ఏర్పాటు చేశారు. మొండికట్ట రాజుపాలెం గిరిజన కాలనీలో 15 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. గిరిజనులకు త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో హ్యాండ్ బోర్ ను ఏర్పాటు చేయవలసినదిగా ఎంపీడీవో విజయలక్ష్మి కి మండల టీడీపీ ఉపాధ్యక్షురాలు రుద్ర రాజు ప్రసూనమ్మ వినతి పత్రం అందించారు. స్పందించిన ఎంపీడీవో విజయలక్ష్మి ఆర్మేనిపాడు ఉప సర్పంచ్ గుంట మడుగు సుకుమార్ రాజుతో చర్చించి బోరు ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. దీంతో ఉప సర్పంచ్ గిరిజన సౌకర్యార్థం త్రాగునీటి బోర్ను ఏర్పాటు చేశారు. తాగునీటి బోరు ను పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, టిడిపి మండల ఉపాధ్యక్షురాలు రుద్రరాజు ప్రసూనమ్మ లు ప్రారంభించారు. ఆర్మేనిపాడు గ్రామ ఉప సర్పంచ్ గుంట మడుగు సుకుమార్ రాజు హ్యాండ్ బోర్ ను ఏర్పాటు చేయడంతో గిరిజన కుటుంబ వాసులకి త్రాగునీటి ఇబ్బందులు తీరడంతో సంతోషం వ్యక్తం చేశారు. తాగునీటి బోరు ఏర్పాటు చేసినందుకు గిరిజనులు ధన్యవాదాలు తెలియజేశారు.




# ఇందుకూరుపేటకు ప్రయాణికులకు వీలుగా రింగ్ బస్సు ఏర్పాటు చేయాలి



### బిజెపి నేత కైలాసం

### ఎమ్మెల్యే ఆర్టీసీ జోనల్ చైర్మన్కు విజ్ఞప్తి

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 8

మండల కేంద్రం ఇందుకూరుపేట మీదుగా నెల్లూరుకు అదేవిధంగా తిరుగు ప్రయాణం కోసం ఆయారూట్ల ద్వారా రింగ్ బస్సు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి అదేవిధంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గతంలో నెల్లూరు నుంచి ఇందుకూరుపేట మీదుగా నిడి ముసిలి ముదివర్తి పాలెం కుడితిపాలెం రాముడు పాలెం గంగపట్నం మైపాడు మీదుగా ఆర్టీసీ గతంలో రింగు బస్సును ఏర్పాటు చేసి నడిపేవారు చాలాకాలంగా కలెక్షన్లు లేవన్న సాకుతో రింగ్ బస్సును తొలగించడంతో ప్రయాణికులు ఆటోలపై ఆధారపడి ప్రయాణం చేయడం కష్టంగా మారింది ప్రధానంగా అత్యవసర పనుల నిమిత్తం ఇందుకూరుపేట మండల కేంద్రానికి రావడం తిరిగి వెళ్లడం గగనంగా మారింది. ఈ విషయమై ఇందుకూరుపేట బిజెపి మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి అదేవిధంగా ఆర్టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి రింగ్ బస్ ఇందుకూరుపేటకు 11 గంటలకు వచ్చే విధంగా అదే ప్రకారం తిరిగి నాలుగు గంటలకు నెల్లూరు చేరే విధంగా రింగ్ బస్సును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు

# చిన్న ముప్పారం గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.!



### గౌడ సంఘం గ్రామ అధ్యక్షునిగా కారుపోతుల సుమన్ గౌడ్.!

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 07

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో శుక్రవారం రోజున గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా కారుపోతుల సుమన్ గౌడ్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా గుండ్ల రామచంద్రు గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కదిరి అశోక్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా గాడి పెళ్లి బుచ్చయ్య గౌడ్,కారుపోతుల విటల్ గౌడ్ ,కారుపోతుల రాకేష్ గౌడ్, సుదగాని వెంకట రాములు గౌడ్,రథం ముత్తయ్య గౌడ్,చిర్ర మల్లికార్జున్ గౌడ్ సుదగాని రాజు గౌడ్,కొండ సంపత్ గౌడ్ లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా సుమన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి సహాయ శక్తుల కృషి చేస్తానని,తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశాడు.

# డోర్నకల్ ఉస్మానియా మస్జిద్ నూతన కమిటీకి సన్మానం



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 07

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోనీ ఉస్మానియా మస్జిద్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నూతన కమిటీ సభ్యులను ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. కమిటీ అధ్యక్షుడిగా మొహాద్ సలీం పాషా, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ముస్తాక్, జెన్ సెక్రెటరీ ఎండి సర్వర్, జాయింట్ సెక్రెటరీ ఎండి సమీయుల్లా, కోశాధికారి షాయిక్ అబ్దుల్ రహమాన్, కమిటీ సభ్యులు యూసఫ్ పాషా, ఖాదర్ బాబా, ఎస్కే గౌస్ , ఎండి అజీమ్, అహ్మతుళ్ళ, ఎండి రఫీ,ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహాద్ సలీం పాషా మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మరియు ముస్లిం సోదరులకు దన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా మసీద్ ,అబివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. కమిటీ సభ్యులు కూడా తనకు సహకరించాలని కోరారు.

# "అన్నయ్య చౌదరితో" 'ఆత్మీయ అనుబంధం'



### బిజెపి నేతకు నివాళులర్పించినఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 8

భారతీయ జనతా పార్టీలో క్రియాశీలతనేతగాఉంటూ భారతీయ యువ మోర్చాజిల్లా బాధ్యతలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర బిజెపి నాయకులతో సత్సంబంధాలు ప్రధానంగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుతోస్నేహ పూర్వక మైత్రి కలిగి ఇందుకూరుపేట మండలంజగదేవిపేట గ్రామానికి చెందిన రైతు కుటుంబీకులుమద్దినేని అన్నయ్య చౌదరి(90) నెల్లూరు రూరల్ మండలం నరుకూరు ఆది శంకర నాయుడు తోటలో(అన్నయ్య తోట) లో బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా సోమిరెడ్డి అన్నయ చౌదరితో గలఅనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అన్నయ్య చౌదరికి సరిత భవిత ఇద్దరు కుమార్తెలు న్నారు బిజెపి టిడిపికి చెందిన నేతలు బంధుమిత్రులుఅభిమానులు అన్నయ్య చౌదరికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు

# ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 07



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను శుక్రవారం ఆకస్మిక తనిఖీలు,చేసి విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా రుచి చూచారు,ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని పరిశుభ్రంగా అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని వంటచేసే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు వండిన వంటలను స్వయంగా తిని పరిశీలించారు .స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్ట్ పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపాల్ ,ఆర్సిఓలు, నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు.

# ఎస్ డబ్ల్యు పి సి ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో





కాణిపాకం ,ఫిబ్రవరి 7 స్వర్ణ సాగరం

ఎస్ డబ్ల్యు పిసి నీ సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈవో. శుక్రవారం పంచాయతీ అధికారి మరియు జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వారు ఐరాల మండలము కాణిపాకం గ్రామ పంచాయతీ యస్ డబ్ల్యు పి సి ని సందర్శించారు. యస్ డబ్ల్యు పి సి నందు నాడప్ పిట్స్ ను,వర్మి కంపోస్ట్ తయారిని, ప్లాస్టిక్ కటింగ్ మెటీరియల్ ని వర్మి సేల్స్ కౌంటర్ ను పరిశీలించారు. యస్ డబ్ల్యు పి సి సెంటర్ నందే అధికారులు, సర్పంచ్, ఉపసర్పంచ్ , వార్డ్ సభ్యులు తేనీటిని సేవించారు. మరియు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి యూనీఫార్మ్ దుస్తులు, చెప్పులు,సోపులు, కొబ్బరి నూనె పంపిణీ చేశారు. ఐరాల మండలము లోని అన్నీ యస్ డబ్ల్యు పి సి సెంటర్లను ఇదేవిదంగా తయారు చేయాలని జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ,జిల్లా పంచాయతీ అధికారి ,ఐరాల మండల విస్తరణాధికారి వారికి సూచనలు జారీ చేశారు. యస్ డబ్ల్యు పి సి నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. యుద్ద ప్రాతిపదకన వెంటనే యస్ డబ్ల్యు పి సి కి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టమని జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వహణాధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి సర్పంచ్ కె యస్ శాంతి సాగర్ రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమము నందు సర్పంచ్ కె యస్ శాంతి సాగర్ రెడ్డి ,ఉప సర్పంచ్ యం విశ్వనాథ రెడ్డి , వార్డ్ సభ్యులు యన్ సౌందర్ రాజన్,యం వేణుగోపాల్ రెడ్డి తదితరులు,ఐరాల మండల విస్తరణాధికారి శ్రీమతి యన్ కుసుమ కుమారి మరియు పారిశుద్ధ్య సిబ్బంది విజయకుమార్,ఇంద్రాణి,పంజమ్మ,శాంతి పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలి

## మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి ఎన్నికల ప్రచార కర పత్రం ఆవిష్కరణ

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాయలంలో వెస్ట్ ఎన్డీయే కూటమి నేతల సమావేశం

విజయవాడ,7 ఫిబ్రవరి 2025 :



కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు పని చేయాలని వెస్ట్ నియోజవకర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. గురునానక్ కాలనీలోని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలందరూ ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎన్నికల ప్రచార కర పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యతా ఓటును ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసేలా చూడాలని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 10,000 మంది గ్రాడ్యు యే ఓటర్లు ఉన్నారని, వారంతా పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేసేలా చూడాలని కోరారు. వారి వివరాలు తెలుసుకుని ఉండాలన్నారు. దీని నిమిత్తం ప్రతి 30 మంది ఓట ర్లకు ఒక పరిశీలకుడిని నియమించాలని ఎన్డీయే కూటమి నేతలకు సూచించారు. ఎన్డీయే కుటుంబ సభ్యులంతా పోలింగ్ పూర్తయ్యే వరకు సమన్వయంతో పని చేసి పశ్చిమ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడవలాంటే, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే యువతకి మంచి భవిష్యత్తు వుండాలంటే కూటమి మరింత బలపడాల్సిన అవసరం వుందన్నారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలని విస్తృత ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి చంటి, జనసేన కార్పొరేటర్లు పిళ్లా రాజేష్, పెద్దబాబు, జనసేన నాయకులు లింగం శివప్రసాద్, బొమ్మ గోవింద ప్రసాద్, బిజెపి జిల్లా కార్యదర్శి బొగవల్లి శ్రీధర్ బాబు, బిజెపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, బొల్లా విజయకుమార్, బిజెపి నాయకులు బొడ్డు నాగలక్ష్మి, శివకుమార్ పట్నాయక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చేసే గ్లోబల్ ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

## టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు

విజయవాడ, 7 ఫిబ్రవరి 2025 :



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న రాష్ట్రాభివృద్ధి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేయటం చూసి ఓర్వలేక వైసిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ సూపర్ సిక్స్ పథకాలపై చేస్తున్న విష ప్రచారం మానుకోవాలి. వై.ఎస్.జగన్ కి సీఎం చంద్రబాబు ను విమర్శించే హక్కు లేదంటూ టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు తీవ్రంగా మండిపడ్డారు. సీఎం చంద్రబాబు పై వై.ఎస్.జగన్ చేసిన వ్యాఖ్యలపై ఖండిస్తూ శుక్రవారం గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టేటి హనుమంతురావు మాట్లాడుతూ పది లక్షల కోట్ల మేరకు రాష్ట్రం అప్పులమయం కావటానికి వై.ఎస్ జగన్ అసమర్థ పాలనే కారణమన్నారు. మెసాలు చేయటంలో, అబద్ధాలు చెప్పటంలో బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్ కి సీఎం చంద్రబాబును విమర్శించే స్థాయి లేదన్నారు. మరో నాలుగున్నరేళ్ల తర్వాత జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి గెలుస్తుంది...తను ముఖ్యమంత్రి అవుతానని జగన్ పగటి కలలు కనటం మాని వాస్తవం గ్రహించాలన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్ల కే పరిమితమైన వైసిపి...2029లో 2 సీట్లకే పరిమితం అవుతుందన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకే ప్రజలు తప్పు తెలుసుకుని రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ నారా చంద్రబాబు నాయుడ్ని ముఖ్యమంత్రిగా గెలిపించుకున్నారన్నారు. జగన్ కి ప్రజలు మరో అవకాశం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. జగన్ చేసే గ్లోబల్ ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

# డిల్లీలో కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ తో మంత్రి డోలా భేటీ

## రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేయాలని కోరిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విజయవాడ, 7 ఫిబ్రవరి 2025



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కేంద్ర మంత్రులను కోరారు. శుక్రవారం నాడు ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలేతో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా...పీఎం అజయ్ ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు, పీఎం అజయ్ కింద డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళు దాటిన దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.

# కామినాయన పల్లి పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు వేగవంతం



ఐరాల, ఫిబ్రవరి 7 స్వర్ణ సాగరం

ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి ఆదేశాలతో కామినాయన పల్లి పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగింది. శుక్రవారం కామినాయనిపల్లి గ్రామపంచాయతీలో రోడ్డు ఇరువైపులా ఉన్నటువంటి దిబ్బలు గడ్డిని చెక్కించడం జరిగింది , దోమలు రాకుండా ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టారు, వీధులలో చెత్త కుప్పలను తొలగించారు శానిటేషన్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో పంచాయతి సెక్రటరీ శ్యామల సచివాలయం సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ,పారిశు ధ్య కార్మికులు ఇతర ప్రజా ప్రతి నిధులు అందరూ, హాజరు అవ్వడం జరిగింది,

# పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయాలి



## ఎంపీడీవో విజయలక్ష్మి

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 07:

మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి నులిపురుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం వాల్ పోస్టర్లను శుక్రవారం ఎంపీడీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా ప్రతి విద్యార్థికి నులిపురుగుల మాత్రలను పంపిణీ చేయడంతో నులిపురుగులను నివారించడం సాధ్యమవుతుందన్నారు. పిల్లల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత కారణంగా నీరసంగా ఉంటారని తెలిపారు. శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని తెలియజేశారు. విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలను తప్పకుండా పంపిణీ చేసి నులిపురుగుల నిర్మూలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డానియల్ రాజు, హిమజా సిహెచ్ఓ సుబ్బరామయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ పి నాగేశ్వరరావు, టైపిస్ట్ కూరపాటి రవీంద్రబాబు, అంగన్వాడీ కార్యకర్త శ్యామల, ఆశాలు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలు దరఖాస్తుకు గడువు 12 వరకు పొడగింపు

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 07:



బిసి కార్పొరేషన్ ఋణాలు మంజూరు కొరకు ఆయా సచివాలయాల పరిధిలో ఈ నెల 12 వరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో విజయలక్ష్మి శుక్రవారం తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. బిసి లు అర్హులైన లబ్ధిదారులు అందరూ ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం మరియు బ్యాంకు ఖాతాతో జత చేసిన ఫోన్ నెంబర్ తో ఫిబ్రవరి 12 తేదీ లోపల ఆ పంచాయతీలలోని సచివాలయం నందు ఆన్ లైన్ లో దరఖాస్తూ చేసుకోవాలి చెప్పారు. దరఖాస్తులు చేసుకున్న తర్వాత అర్హులైన లబ్ధిదారులు జాబితాలను ఆయా సచివాలయాల్లో నోటీసు బోర్డులలో అంటించడం జరుగుతుందని తెలియజేశారు. మండలంకు 52 బిసి రుణములు కొరకు యూనిట్లు మంజూరు చేశారని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు రుణాల కొరకు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సహాయమును పొందాలని ఆకాంక్షించారు. బీసీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిలాని భాషాకు సన్మానం.

చిట్టమూరు ఫిబ్రవరి 7 ప్రతినిధి

చిట్టమూరు మండలం మొలకలపూడిలోని మెహర్ ఆశ్రమంలో నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం మరియు మానవ హక్కుల పరిరక్షణ కమీషన్ జాతీయ అధ్యక్షులు షేక్ జిలానీ భాషాను సన్మానించారు.రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజు గోపాల్, ప్రధాన కార్యదర్శి ఎన్ రామ్మోహన్ రావు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సేవ,ప్రజా సమస్యల పరిష్కారం,పరిరక్షణతో పాటు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన జిలానీ భాషాకుసమాచార హక్కు చట్టం మరియు మానవ హక్కుల పరిరక్షణ కమీషన్ జాతీయ అధ్యక్షులుగా సముచిత స్థానం దక్కిందన్న వారు జాతీయ స్థాయిలోనూరాణించాలన్నారు. మెహర్ ఆశ్రమంలో నిరాశ్రయులైన వృద్ధులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో శ్యామ్ యాదవ్,కృష్ణారావు, హరిబాబు,మానమాల మోహన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, ముని మోహన్ రెడ్డి, ప్రమీలమ్మ, మీనా తదితరులు పాల్గొన్నారు.

# భూమిని ఆక్రమించాలనే క్రమంలో భూఆక్రమణదారులు

### భూమి కోసం నన్ను, నా కుటుంబ సభ్యులను కడ తేర్చాలనే క్రమంలో పన్నాగం....
### భయం గుప్పిట్లో ప్రాణ భయం
### న్యాయం జరగని పక్షంలో మరణమే శరణ్యం అంటున్న వృద్ధురాలు
### జాయింట్ కలెక్టర్ ముందు తన గోడును వెళ్ళ బుచ్చుకొన్న వృద్ధురాలు
### ఆర్డిఓను పంపించి మీకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ



**కనిగిరి, స్వర్ణ సాగరం, జనవరి 07:**

ప్రకాశం జిల్లా, కనిగిరి నియోజకవర్గం, సి ఎస్ పురం మండలం, సిఎస్ పురం గ్రామ నివాసి గంగనపల్లి కొండమ్మ, భర్త మాలకొండయ్య (లేట్) అను ఒక వృద్ధురాలు కనిగిరి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో, ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ రోలంకి గోపాలకృష్ణ ఎదురు తన గోడును వెలిబుచ్చి కన్నీటి పర్యంతమైనది. వివరాలలోకి వెళితే గంగనపల్లి కొండమ్మ భర్త ఉన్న కాలంలో సి ఎస్ పురం గ్రామంలో సర్వే నెంబరు 88/2 లో 2-06 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. దానికి దక్షిణం వైపున సర్వేనెంబర్ 126/3 (గ్రామకంఠం) లో అసైన్మెంట్ భూమి ఉన్నది. సదరు భూమికి తూర్పు మరియు ఉత్తరమున గంగనపల్లి కొండమ్మ భూమి, పడమర దిక్కున సునీల్ అనే వ్యక్తి భూమి కలదు అని కొండమ్మ తెలిపినారు. నా భర్త కాలం నాటి నుండి సదరు భూమి ఎ 0.57 సెంట్లు మా స్వాధీన అనుభవములో ఉన్నదని తెలిపినారు. తన భర్త మరియు తన అత్త సమాధులు ఈ భూమిలోనే కలవని తెలిపినారు. ప్రస్తుతము ఆ స్థలము నివాసమునకు దగ్గరగా రావటం వలన భూమి విలువ పెరిగినందున అదే సిఎస్ పురం గ్రామానికి చెందిన రాయని వెంకటేశ్వర్లు తండ్రి తిరుపాలు అను వారు ఆ భూమిని ఆక్రమించాలనే దురుద్దేశంతో తనపై, తన కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేయుచున్నందు వలన తను కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో 2018 లో దావా కూడా దాఖలు చేసినానని తెలిపినారు. దానికి సంబంధించిన దావా నెంబరు 0.%ఆ% 240/2018 గా నమోదు కాబడి ప్రస్తుతం కేసు విచారణలో ఉన్నదని కొండమ్మ తెలిపినది. సదరు భూ ఆక్రమణదారుడు రాయిని వెంకటేశ్వర్లు కూడా తనపై దావా నెంబర్ %ఆ.ూ% 356/2021 గా దాఖలు చేసి ఉన్నాడని కొండమ్మ తెలిపినది. సిఎస్ పురం గ్రామ పంచాయతీ మరియు మండల తహశీల్దార్ ద్వారా సదరు భూమి తన స్వాధీనంలోనే ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రము మరియు ఇంటి పన్ను రసీదులు కూడా పొంది ఉన్నదని కొండమ్మ తెలిపినది. ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి బాగా లేక మే నెల 2024 న ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ కొరకు చేరగా , ప్రస్తుతం తన వద్ద తన కుమారులు ఉండి బాగోగులు చూసుకుంటున్నారని తెలిపినది. అనంతరం తన చిన్న కుమారుడు డిసెంబర్ 12 వ తేదీన సిఎస్ పురం గ్రామమునకు వెళ్లి భూమిని చూసి బ్యాంకులో ఉన్నటువంటి వ్యవసాయ లోన్ రెన్యువల్ చేయించి తన దగ్గరకు వచ్చినట్లు తెలిపినది. తిరిగి అదే నెల డిసెంబర్ 20న మరలా సిఎస్ పురం గ్రామమునకు వెళ్లి తన భూమిని చూడగా ఆ భూమిలో ఉన్న తన భర్త మరియు తన అత్త సమాధులను, ప్రహరీ గోడను కూలగొట్టియున్నారని తెలిపినది. తన యొక్క భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకునే దురుద్దేశంతోనే ఇటువంటి పని చేశారని కొండమ్మ ఆవేదన వ్యక్తం చేసినది. అంతే కాక నేను హాస్పిటల్ నుంచి గ్రామములోకి రాకుండా నాకు బెదిరింపు సమాచారములు పంపిస్తున్నారని తెలిపినది. సదరు భూ ఆక్రమణ వ్యక్తి ద్వారా తనకు ప్రాణహాని ఉన్నదని, తన స్వాధీనంలో ఉన్న విలువైన భూమిని వాళ్లు ఆక్రమించుకునే క్రమంలో తనకు ప్రాణహాని కల్పిస్తారేమోనని భయాందోళన చెందుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ముందు తనకు న్యాయం చేయాలని వేడుకున్నది. వెంటనే జాయింట్ కలెక్టర్ ఈ సమస్యపై విచారణ జరిపి ఆ వృద్ధురాలికి న్యాయం చేయాలని ఇంచార్జ్ ఆర్డీవోను కోరడమైనది.

# కూటమి ఆరు నెలల పాలన అద్భుతం

### రూ 3కోట్ల పదిలక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్
### పేదలకు ఆరోగ్య భరోసా సీఎంఆర్ఎఫ్
### సీఎంఆర్ఎఫ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07:**

కూటమి ప్రభుత్వ ఆరు నెలల పాలన అద్భుతంగా ఉందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురికి ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా ఆనందంగా, గొప్పగా, గర్వంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఆరు నెలలుగా పేదలు ఏదో ఒక కారణంతో అనారోగ్యం బారిన పడి హాస్పటల్ వైద్య ఖర్చులు నిమిత్తం ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో దయార్థ హృదయంతో ఉదారంగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలని వారికి అండగా ఉండాలని భావించారన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు తోడుగా ఉండాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ఈరోజు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 200 పైగా కుటుంబాలకు 3,12,62,629 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈరో జు క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి 51,57,450-00 రూపాయలు 43 మంది లబ్ధిదారులకు చెక్కు రూపంలో అందించడం జరిగిందన్నారు. ఇంకా 178 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు 2014 19 మధ్యకాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధుల నుంచి పెద్ద ఎత్తున పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారులకు చెక్ ద్వారా అందించడం జరిగిందని గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల మీద కక్షగట్టి రాజకీ యాలకు అతీతంగా జరుగుతున్న సీఎం స హాయ నిధులను అర్ధాంతరంగా నిలిపివేసిందని మండిపడ్డారు.జగన్మోహన్ రెడ్డి తీసుకొని నిర్ణ యంతో వేలాది కుటుంబాలు మానసిక క్షోభకు గురి చేయటమే కాకుండా అనేక మంది పేదల ప్రాణాలు బలిగొన్నారన్నారు. కొత్తగా ప్రభుత్వం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం చంద్రబాబు హయాంలో మరల పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దీనికి ఉదాహరణ పర్చూరు నియోజకవర్గంలోని ప్రజలకు మూడు కోట్లకు పైగా అం దజేశా మన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం ఇలానే కొనసా గుతుందని, ఇది మంచి ప్రభుత్వం అని తన చేతులతో నిరూ పించిందన్నారు వివరాలు ఇలా పెద్దగంజాం కీ చెందిన ఎం. విజ యలక్ష్మి కీ 87,226, సీతారామపురం కీ చెందిన సం ఘని నాగరాజు కీ 45000, కడవకు దురు కీ చెందిన బి. సురేష్ బాబు కీ 23841, నక్క లపాలెం కీ చెందిన లక్ష్మి కాం తమ్మ కీ 161000, ఇంకొల్లు కీ చెందిన బత్తుల సుధారాణి కీ 81192, రంగప్పనాయుడువారి పాలెం కీ చెందిన ఏ.వెంకటేశ్వరావు కీ 250000, కారంచేడు కు చెందిన కామేపల్లి ఆదిలక్ష్మి కీ 380816, చుండూరి శ్రావణి కీ 87226, ఆనంద్ రాయ్ కి 20000, స్వర్ణ కు చెందిన చెరుకూపల్లి వెంకటేశ్వర్లు కీ 50895, కుంకలమర్రు కి చెందిన జె.ఇళయరాజు కీ 43961, నాయుడువారి పాలెం కి చెందిన నాయుడు శివరాం కీ 29153, స్వర్ణ గ్రామానికి చెందిన బాల మణికంఠుడు కీ 58250, చిమ్మిరిబండకు చెందిన యు. కోటేశ్వరరావు కి 200000, బొంత సురేష్ కీ 59500, కోనంకి కీ చెందిన ఉప్పలపాటి వెంకటేశ్వర్లు కీ 90851, వలపర్లకు చెందిన షేక్ హజరత్ వలి కీ 69740, జి.నారాయణమ్మ కు 20524, %దీ% వాసు కీ 59307, షేక్ రేష్మ కీ 51309, షేక్ మస్తాన్ షరీఫ్ కీ 48907, మార్టూరు కి చెందిన ఎం. కోటేశ్వరమ్మ కు 49145, వల్లేపు దుర్గారావు కు 40000, షేక్ షాహినా కు 35917, యు గురవయ్య కు 35000, మంజుల కిషోర్ కు 16800, రాజుగారిపాలెం కి చెందిన శీలం శ్రీనివాసరావు కు 35000, కొండపల్లి కోటమ్మకు 20000, ఎం.నాగజ్యోతి కి 13350, కనిగిరిలంక కు చెందిన జి.పద్మావతి కి 43159, పర్చూరు కు చెందిన అగ్నిగుండాల శ్రీలక్ష్మి కు 451148, తోట దుర్గాదేవి 322869, షేక్ ఫిరోజ్ బాషా కు 75232, జి వెంకటేశ్వరరావు కు 74687, బోదవాడకు చెందిన కోట పార్వతి కి 250000, వీరన్నపాలెం కు చెందిన కుమ్మరి భాగ్యరాజుకి 100000, పి .ఆనంద్ కుమార్ కి 15800, చెరుకూరు కి చెందిన పి. అన్నమ్మ 54060, అడుసుమల్లికి చెందిన బెల్లా సురేష్ కి 41968, చింతపల్లి పాడు కి చెందిన కె వెంకటేశ్వర్లు కి 75090, గన్నవరం కు చెందిన డికుమార్ స్వామి కి 412 50, యద్దనపూడి కి చెందిన కవల భారతీదేవి కి 40000, పూనూరు కి చెందిన బత్తుల సాంబయ్య కి 35100 చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.



# ఎమ్మెల్యే ఉగ్రకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

### ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన ఆర్ కె వలి, గూడంశెట్టి రవి

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07.**





కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మన ప్రియతమ నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి, జనసేన పార్టీ మండల నాయకులు గూడంశెట్టి రవికుమార్ ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీకి వెన్నుముకగా జన హృదయాలను గెలిచి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న మన ఎమ్మెల్యే ఉగ్ర అన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

### బొమ్మనబోయిన వెంగయ్య వెల్లడి

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 07.**



కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను సిఎస్పురం టిడిపి మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయము 10 గంటలకు కనిగిరి నియోజకవర్గ ముద్దుబిడ్డ మన ప్రియతమ నాయకులు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 23 గ్రామాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ఇన్చార్జీలు, అన్ని అనుబంధ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవులున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర ముందస్తు పుట్టినరోజు వేడుకలు



**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 07.**

పామూరు పట్టణం లోని 565 హైవే నందు గల ఆన్ టీ సెంటర్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కార్యక్రమంలో బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య,మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేనిచంద్రశేఖర్, మల్లికార్జున, పాలపర్తి వెంకటేశ్వర్లు, వరికూటి చిరంజీవి, వరికూటి హనుమంతరావు,సిద్దమూర్తి మల్లికార్జున, పసుపులేటి సుబ్బయ్య,తోట రవికుమార్, రాహుల్ యాదవ్, కటకం శివ, తుమ్మ కొండారెడ్డి, గాజుల పల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, నల్లగంగు వెంకట రెడ్డి, అంకెపల్లి గోపినాథ్ రెడ్డి, ఇనిమెర్ల సర్పంచ్ సిద్దమూర్తి లక్ష్మి నారాయణ రెడ్డి, పిక్కిలి మనోహర్, బీజేపీ మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను పామూరు టిడిపి నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి జడ్జి భరత్ చంద్ర



**కనిగిరి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07:**

కనిగిరి కాస్మోపాలిటన్ క్లబ్ నందు కీ.శే.పులి వెంకట రమణా రెడ్డి జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ను కనిగిరి సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ముందుగా పులి రమణా రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించి క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం టోర్నమెంట్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జిల్లా లాన్ టెన్నిస్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి, కనిగిరి సీఐ ఖాజావలి, ఫారెస్ట్ రేంజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, కమీషనర్ దానియెల్ జోసెఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు గుత్తి శ్రీధర్, డాక్టర్ మురళీ కృష్ణ, రాధా, కృష్ణారెడ్డి, పట్టణంలోని క్రీడా కారులు, క్రీడాభిమానులు పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కి నాటక ప్రదర్శనకు రిహార్సల్స్ ప్రారంభించిన దొనపాటి మోహన్ రెడ్డి



**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 7.**

సిఎస్పురం మండలంలో మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ నారాయణస్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగముగా సి యస్ పురం మండలంలోని శ్రీ నారాయణస్వామి నాట్యమండలి, శ్రీ కోదండరామస్వామి నాట్యమండలి కళాకారులచే నాటక ప్రదర్శనకు రిహార్సల్స్ డ్రామామాస్టర్ హార్మోనిస్ట్ ఆధ్వర్యంలో కోవిలంపాడు నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి, డ్రామా మాస్టర్ సుధాకర్, కళాకారులు పులి రామిరెడ్డి, అమడసాని కేశవరెడ్డి, రవి, శేషారెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాదాపురం గ్రామంలో త్రాగునీటి సమస్య ను పరిష్కరించండి

### అధికారులను కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దొనకొండ, స్వర్ణ సాగరం, జనవరి 07:**



దొనకొండ మండలం, బాదాపురం గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామస్తులు త్రాగునీటి కొరకు పడుతున్న ఇబ్బందులపై తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీవ్రంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. పైపులైన్ ల లీకేజీల వలన గత కొద్ది రోజులుగా బాదాపురం గ్రామానికి త్రాగునీటి కష్టాలు ఎదురవుతున్నట్లు డాక్టర్ లక్ష్మీ దృష్టికి రావడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామ్మోహన్ తో, ఏఈ కిరణ్ తో మాట్లాడారు. అక్కడ ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని, రెండు రోజుల్లో నేను ఆ గ్రామం వస్తానని బాదా పురంతో పాటు మండలంలో ఎక్కడా ప్రజలకు త్రాగునీటి సమస్య ఉండకూడదని ఆమె అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని, రేపటి నుండి త్రాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు లక్ష్మీ తెలిపారు. దర్శి నియోజకవర్గంలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఎదురైతే తక్షణమే తెలియజేయాలని కూడా కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తతో ఉండి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రానున్న వేసవి కాలంలో దర్శి పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ ని అదే విధంగా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరినట్లు కూడా డాక్టర్ లక్ష్మీ వివరించారు. అయితే ప్రజలు కూడా సహకరించి త్రాగునీటి పైపులను ధ్వంసం చేయవద్దని అలా చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా ఆమె హెచ్చరించారు. ప్రజలకు సకాలంలో త్రాగునీరు అందాలంటే ఎక్కడా కూడా వాటర్ లీకేజీ లేకుండా నీటి వృధా జరగకుండా చూడాలని ఆమె సూచించారు.

# జిల్లా తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**మడకశిర, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07 :**



ఈనెల 10వ తేదీన సోమవారం మడకశిర పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయము నందు జిల్లా తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మార్వో కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 50 పడకల తల్లి బిడ్డల ఆసుపత్రిని నిర్వహించుకొనుటకు ప్రభుత్వ అనుమతి తీసుకుంటాం




### ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07:**

ధర్మవరంపట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశమును ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పలు విషయాలను చర్చించి తీర్మానం చేశారు. అనంతరం డాక్టర్ మాధవి మాట్లాడుతూ సమావేశంలో భాగంగా పట్టణంలోని పోతుకుంట రహదారి పక్కన కొత్తగా నిర్మించిన భవనంలో 50 పడకల తల్లి బిడ్డల ఆసుపత్రిని స్వతంత్ర ప్రతిపత్తిలో నిర్వహించుకొనుటకు ప్రభుత్వ అనుమతిని 2025-26 సంవత్సరములో పొందవలెనని తీర్మానించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రతి రోగికి నాణ్యమైన వైద్య చికిత్సలను అందించడం జరగాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి మంచి గుర్తింపు పొందేలా అధికారులు సిబ్బంది పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి పరచటానికి ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రులు సత్య కుమార్ యాదవ్ తో ముందుందు మరిన్ని సమస్యల పరిష్కారానికై పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ సోనియా, ఏపీ ఎం ఎస్ ఐ డి సి - శ్రీనివాసులు నాయుడు, రాధమ్మ, పుల్లయ్య, సభ్యులు కన్వీనర్లు పాల్గొన్నారు.

# అమరాపురంలో మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 7**

మండల కేంద్రమైన అమరాపురం బస్టాండ్ ఆవరణంలో మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం వాల్మీకి సోదరులు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వాల్మీకి సోదరులు మరియు కుల బంధువులు విచ్చేసి భూమి పూజను శాస్త్రక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి సమాజానికి చెందిన అన్ని రాజకీయపార్టీలలో వున్న ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# ఈనెల 12 న అయ్యలూరి వారి పల్లి లో రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు

### 10 నుండి శ్రీలక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట

### ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటసుబ్బారెడ్డి

**సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 07:**



సిఎస్ పురం మండలం అయ్యలూరి వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి శిలా ప్రతిష్ట సందర్భంగా ఈనెల 12 న రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు సి ఎస్ పురం మండల మాజీ జడ్పిటిసి సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి శిల ప్రతిష్ట మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, వేద పండితుల సమక్షంలో హిందూ సాంప్రదాయం ప్రకారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న ఉదయం గంగా పూజ, నది జల సంగ్రహణ గురు ప్రార్థన తో పూజా, గణపతి పూజా, ఆలయ శుద్ధి, అంకురార్పణ, గణపతి హోమం పూజలు,సాయంత్రం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, వాస్తు, రక్షోఙ్ఞ,అస్త్ర, సుదర్శన హోమం పూజలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమ వుతాయని తెలిపారు 11న కలిశ స్థాపన, నవగ్రహ హోమం, నూతన శిల ప్రతిమ తో గ్రామోత్సవం జరగనుంది అన్నారు. 12న ప్రాణ ప్రతిష్ట స్వామి వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు ప్రత్యేక పూల అలంకరణ నడుమ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

**12న రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు ...** శ్రీ లక్ష్మీ గణపతి శిలా ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు మాజీ జడ్పిటిసి సభ్యులు ముత్యాల వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం నిలిచిన ఎడ్లకు ఒక 1,01,116/- లు, రెండవ స్థానంలో నిలిచిన ఎడ్లకు 70,116/- లు, మూడో స్థానంలో నిలిచిన ఎడ్లకు 50,116/- లు, నాలుగో స్థానంలో నిలిచిన ఎడ్లకు 30,116/- లు, ఐదవ స్థానంలో నిలిచిన ఎడ్లకు 20, 116/- లు బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎడ్ల పందాల పోటీలలో పాల్గొనదల్చిన వారు 90083 77111, 90193 42999 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, ఎడ్ల పందాల కార్యక్రమాలను విజయవంతం చేయటంతో పాటు ప్రతిష్టా కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు

# చివరి భూములకు సైతం నీరందించడమే లక్ష్యం

- క్షేత్రస్థాయిలో కాలువలపై పరిశీలన చేయాలి
- ప్రభుత్వ భూములు పరిరక్షణకు చర్యలు
- రైతుల అవసరాలకు అనుగుణంగా ఆధునికరణ
- త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి
- గుంటూరు ఛానల్ భూసేకరణ వేగవంతం చేయాలి
- లాకుల ఆటోమేషన్ పై అధ్యయనం చేయండి
- ఇరిగేషన్ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి

**పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07:**



ప్రతి చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కాలువల ఆధునికరణకు ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు నీటి సంఘం అధ్యక్షులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆధునికరణ పనులను గుర్తించాలని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎన్ ఎస్ పి, కె డబ్ల్యూ డి, డ్రైనేజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా కూడా పంటలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో కాలువల మరమ్మత్తులు, ఆధునికరణ, బ్రిడ్జిల నిర్మాణం, కాలువ కట్టల బలోపేతం, కాలువ కట్టలపై గ్రావెల్ రోడ్ల పటిష్ట నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ ప్రతిపాదనలన్నిటిని నాబార్డ్, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రతి పనికి సంబంధించి అంచనాల రూపొందించాలని పర్మినెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలన్నారు. కాలువ కట్టలపై జంగిల్ క్లియరెన్స్ చేయాలన్నారు. ఎన్ఎస్పి ప్రభుత్వం భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. రెవెన్యూ యంత్రాంగంతో సమన్వయంతో భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. మార్చి నెలాఖరు వరకు పంటలకు కొమ్మమూరు కెనాల్ నీటిని అందించాలన్నారు. చెరువులన్నీ ప్రణాళికబద్ధంగా నింపాలన్నారు. ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ఆధునికరణ, వినియోగం నిర్వహణ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలన్నారు. గుంటూరు ఛానల్ నిర్మాణం కోసం భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో 51,000 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉందని ఆ దిశగా అధికార యంత్రాంగం ముందుకు సాగాలన్నారు. కాలువ లాకుల ఆటోమేషన్ వ్యవస్థ పై అధ్యయనం చేయాలని ఇందుకోసం అధికారులు నీటి సంఘాల కమిటీలు డిస్ట్రిబ్యూటరీ కమిటీలను ఇన్వాల్వ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్పి డి ఈ స్వామి, కే డబ్ల్యు డి ఈ ప్రసాద్, డ్రైనేజీ సుబ్బారావు, ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి చక్రపాణి, డిసి ప్రెసిడెంట్ పొద వీరయ్య, దిలీప్, మురళి కృష్ణ, పాండురంగారావు , తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరో ముందడుగు

### పారిశ్రామిక అభివృద్ధి దిశగా క్యాబినెట్లో కీలక నిర్ణయాలు

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, స్వర్ణ సాగరం, జనవరి 07:**



ఏపీ ప్రజలకు మరో తీపి కబురుగా క్యాబినెట్ లో అనేక కీలక నిర్ణయాలు ప్రకటించిందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో వివరించారు. క్యాబినెట్ లో జరిగిన సమావేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు తీయించే దిశగా 21 అంశాలను ఏపీ క్యాబినెట్ ఆమోదించడం ఒక శుభ పరిణామం అన్నారు. పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహాన్ని ఇచ్చేలా ప్రభుత్వం సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టిందన్నారు. అంతేకాక వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసే దిశగా విధి విధానాలను రూపొందించాలని సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారని, అదే విధంగా డీఎస్సీ పోస్టులను భర్తీ చేయాలని కూడా నిర్ణయించారని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఉన్న అడ్డంకులను తొలగించాలని కూడా చర్చించారని, నకిలీ రిజిస్ట్రేషన్ కు అరికట్టేలా రెవిన్యూ శాఖలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించారని వివరించారు. ఏప్రిల్ లో మత్స్యకార భరోసాపై దృష్టి సారించాలని నిర్ణయించడం జరిగిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు తో సహా ప్రజల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిది నెలల కాలంలో మంత్రుల పనితీరుపై ర్యాంకులు ఇచ్చారంటే జవాబుదారితనం, పారదర్శకత ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి తో సహా ఈ ర్యాంకులను ప్రకటించడం అభివృద్ధి ప్రజా ప్రభుత్వంగా అభివర్ణించవచ్చన్నారు. వచ్చే మూడు నెలలు ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టాలని కూడా ఈ సందర్భంగా క్యాబినెట్లో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలియజేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం, ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని మరొక్కసారి అర్థమవుతుందన్నారు. పరుగులు తీస్తున్న ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మన దర్శి ప్రాంతంలో కూడా ఆయా పథకాల అమలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ కోరారు.

# విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 07:**



ధర్మవరం పట్టణం తారకరామాపురంలోని శ్రీశ్రీశ్రీ జానకిరాముల విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అవధూత తిక్క నారాయణస్వామి 53వ ఆరాధన మహోత్సవ వేడుకలు

### శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07:**



ధర్మవరం పట్టణములోని సాయి నగర్, సిద్దయ్యగుట్ట, శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద గల శ్రీ అవధూత తిక్క నారాయణస్వామి 53వ ఆరాధన మహోత్సవ వేడుకలు భక్తాదులు, భక్త భజన మండలి, పట్టణ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజున స్వామివారికి విశేష పూజలతో పాటు, చక్కటి అలంకరణ చేసిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్త భజన మండలి వారు మాట్లాడుతూ ఈ ఆరాధన మహోత్సవాలు రెండు రోజులపాటు నిర్వహిస్తామని, ఈనెల 8వ తేదీతో ముగుస్తాయని తెలిపారు. అవతార పురుషులు అవధూతలు వంటి మహాత్ములు జననం జరిగిందని ఆ కోవకు చెందిన వారి అవధూత తిక్క నారాయణస్వామి అని వారు తెలిపారు. వీరు గొప్ప మహిమాన్వితులు అని తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మరుసటి రోజు తెల్లవారుజామున 6 గంటల వరకు శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి సీతారామాంజనేయ భజన బృందం కాశీ విశ్వనాథ భజన బృందం అభయ చౌడేశ్వరి బృందం తదితరులు (12 మంది అఖండ నామ భజన బృందాలు) ఆలయంలో భజనలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. భజన బృందాల వారి పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా వారిని సత్కరించి, తీర్థప్రసాదాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఈనెల 12 వరకు పెంపు

### ఎంపీడీవో సాయి మనోహర్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 07:**



ధర్మవరం, ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఈనెల 12 వరకు పెంచడం జరి గిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12 వరకు దరఖా స్తులను తీసుకోవడం జరుగుతుందని, బీసీ కార్పొరేషన్ల రుణా లను అర్హులందరికీ అందజేయగలమని తెలిపారు. ఈ గడు వు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు తో సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు అనుమతి కల దని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదా రుల్లో చైతన్యం కలిగిస్తామని తక్షణమే యూనిట్లు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో ఆలస్యం చోటు చేసుకోకుండా ధర్మవరం తా సిల్దార్ కూడా సహకరిస్తారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కె.వి.యన్.ఎల్. జడ్పీహెచ్ఎస్ కు సౌండ్ బాక్స్ బహూకరణ

## ముఖ్యఅతిథిగా బొమ్మనబోయిన వెంగయ్య

సి.యస్.పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 07.

సిఎస్పురం మండలం శీలంవారిపల్లి గ్రామంలోని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా 20000 రూపాయలు విలువ చేసే సౌండ్ బాక్స్, మైకును ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. పాఠశాల మండల పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎంతో అభివృద్ధి చెంది ఈరోజు ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ విద్యార్థులు మంచి మార్కులు సాధించడంలో కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు రేపు కనిగిరి



శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు పాఠశాలకు సెలవు కావడంతో ఒక్కరోజు ముందస్తుగా బహుకరించిన రజ్జాబ్ బాషా ను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ తిరుపతయ్య, టిడిపి క్లస్టర్ కోఆర్డినేటర్ యన్ సి మాలకొండయ్య, ఎస్ఎంసి చైర్మన్ ఎం మస్తానయ్య, కోవిలంపాడు నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి, కోవిలంపాడు టిడిపి అధ్యక్షుడు నాయబ్ రసూల్, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తుల వెంకటాద్రి, అట్లూరి రామకృష్ణంరాజు, కోనంగి వెంకట కొండయ్య, షేక్ అహ్మద్, షేక్ మహబూబ్ బాషా, పోలవరపు గురవయ్య, జనసేన పార్టీ నాయకులు తలకట్ల ప్రేమ్ రాజు, రుసుము ఖాజావలి, పోలవరపు గురవయ్య, షేక్ ఖలీల్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాడవీధులు విస్తరణకు సహకరించండి

## -ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దేవతామూర్తులు నడయాడే మాడవీధుల విస్తరణకు సహకరించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక, రెవిన్యూ అధికారులతో కలసి శుక్రవారం ఆయన నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి, తేరువీధిలో పర్యటించారు. ఈ వీధుల్లో ఉన్న వ్యాపారులు, భవన యజమానులతో మాట్లాడారు. శ్రీకాళహస్తికి నిత్యం వేలాది మంది భక్తులు విచ్చేస్తున్నందున మాడవీధుల్లో రద్దీ విపరీతంగా పెరుగుతోందన్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వేళ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి మాడవీధుల్లో విహరించే సమయంలో రద్దీ కారణంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మాడవీధుల్లో ఆక్రమణలు తొలగించి... రోడ్డు వెడల్పు చేయాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. ఇక ఆర్టీసీ బస్టాండు నుంచి పురపాలక సంఘం కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగిస్తామన్నారు. పట్టణ వాసులు ఇందుకు సహకరించాలని శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధికి సహకరిస్తే శ్రీకాళహస్తి ఖ్యాతిని మరింత ఇనుమడింప చేస్తామని ఆయన చెప్పారు. ఈయన వెంట పురపాలక సంఘం కమిషనరు బీఎస్ గిరికుమార్, పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శారద, అధికారులు, టీడీపీ నేతలు ఉన్నారు.



# ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు.





స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత రమాబాయ్ అంబేద్కర్ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ వెంకట సుబ్బలక్ష్మి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమా బాయ్ సంఘం. వివాహ పరిచయ వేదిక రాష్ట్ర వ్యవస్థాపకుడు రేగంటి దేవానంద్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, స్వతంత్ర అనంతరం భారత దేశం మొదటి న్యాయ శాఖ మంత్రి, మహిళలు ఓటుహక్కు రూపకర్త అంబేద్కర్ ధర్మపత్ని మాత రమాబాయి గురించి వివరిస్తూ.. రమా బాయ్ గొప్ప త్యాగమూర్తి, సహనశీలి..తన కష్టంతో అంబేద్కర్ చదువుకు సహకరించిన గొప్ప విశాలా హృదయం గల వ్యక్తి అని, అంబేద్కర్ ఎదుగుదలకు వెన్నంటి నిలిచిన గొప్ప మహిళా, అలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు మన పాఠశాల లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలియజేశారు.. జయంతి వేడుకలు తర్వాత పాఠశాల లోని పదవ తరగతి చదువుతున్న 36 మంది పిల్లలకు స్టడీ మెటీరియల్స్ అందించి, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మొత్తం 219 మందికి యాపిల్ కేక్ లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగువ వీధి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, జనార్ధన నాయుడు, పోతురాజు, శివ కుమార్,నాగమణి, ముని కృష్ణ రెడ్డి, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

# 13న ముక్కంటి హుండీ ఆదాయం లెక్కింపు

శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 13వ తేదీ గురువారం ఉదయం 7గంటల నుంచి లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీ ఆదాయం లెక్కిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆలయ ఉద్యోగులు అందరూ ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

# నూతన త్రాగునీటి బోరు ఏర్పాటు



స్వర్ణ సాగరం- శ్రీ కాళహస్తి

తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయతీ కొర్ణగుంట దళిత వాడ ప్రజలకు త్రాగునీటి సమస్య ఉందని తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే త్రాగునీటి బోరు సౌకర్యం కల్పించాలని అధికారులకు నాయకులకు తెలిపారు.సర్పంచ్ సుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు త్రాగునీరు బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీమాల.భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు బాలసుబ్రమణ్యం,ఆర్ డబ్ల్యుఎస్ఏఈ గౌరీ ప్రియ,పంచాయతీ సెక్రెటరీ హరిప్రియ గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన ఎంఎల్ఏ మురళీమోహన్



ఐరాల ఫిబ్రవరి 7 స్వర్ణ సాగరం

తవణంపల్లె మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంఛార్జ్ ఎం.ఆర్.సీ.మోహన్ నాయుడు, మాధవీ దంపతుల కుమార్తె రమిత వివాహ వేడుకలకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. బెంగుళూరులోని కె.బి.ఎల్.సారంగ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రమిత మరియు సత్య రవీంద్రల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నిండు మనస్సుతో అక్షింతలు వేసి ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులకు సదా సుఖసంతృప్తులతో, ఆనందమయ జీవితాన్ని గడపాలని ఆయన ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసాగర్ చేతులు మీదుగా ఆనంద్ నవమణి చారిటబుల్ ట్రస్ట్ షీల్డ్ ను అందుకున్న జెపి రాజు మాదిగ

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 07.



సిఎస్ పురం మండలం అరివేముల గ్రామంలో అంగలకుర్తి ఆనంద్ నవమణి 22వ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా ఐఏఎస్ గంధం చంద్రుడు, మాజీ ఐపీఎస్ విద్యాసాగర్, రిటైర్డ్ ఐఏఎస్ తోల్లేటి ప్రభాకర్ పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జెపి రాజు మాదిగకి ఆనంద నవమణి చారిటబుల్ ట్రస్ట్ తరఫున షీల్డ్ ను బహూకరించడం జరిగినది. జేపీ రాజ్ మాదిగ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించి ఈ షీల్డ్ ను నాకు బహూకరించిన ందుకు ఉద్యమంలో విద్యాసాగర్ పలు సూచనలు ఇస్తూ ఉద్యమానికి తన వంతు సహాయ సహకారాలు అందించటం. ఈ విధంగా ప్రోత్సహించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులందరికీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తరఫున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వర్ల దేవదాస్ మాదిగ, కనిగిరి ఎంఈఎఫ్ నాయకులు గూడూరు కరుణాకర్, సంగటి ఏబు, అంగలకుర్తి ఇమ్మానియేల్, సంఘటి సుధాకర్, అంగల్లుర్తి సురేష్ బాబు భారీ సంఖ్యలో స్కూల్ పిల్లలు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా శ్రీ కెంచమాంబ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

## - పాల్గొన్న శ్రీహనుమంతనాథస్వామిజీ





అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 7

మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, బైరదేవర దేవాలయ ఉద్ఘాటన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఎలెరాంపురం హనుమంతనాథస్వామిజీ ముఖ్య అతిథిగా పాల్గొని కళస స్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ దైవకార్యాలు చేపట్టడం ద్వారా గ్రామాల్లో ప్రజలుప్రశాంతంగా ఉండే అవకాశం ఉందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పురోహితులు దీక్ష హెూమంనిర్వహించినారు.మరియు దేవాలయ సభ్యులు పాల్గొన్నారు. ఈనెల10న సోమవారం జలది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# ముసలిపేడులో నాబార్డ్ నిధులతో సంత ఏర్పాటు



స్వర్ణ సాగరం ఏర్పేడు:-


మండలంలోని ముసలిపేడు గ్రామం నందు నాబార్డ్ నిధులతో ఏర్పాటు చేసిన సంత సముదాయాలను పలువురు టిడిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి మండల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే తండ్రికి తగ్గ తనయుడిలా తమ సేవలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తూ ప్రజల ఆశీర్వాదాలను పొందుతున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి ఎమ్మెల్యేను గెలిపించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం అని గ్రామస్తులు తెలియజేశారు.

# బిసిల బాంధవుడు చంద్రబాబు

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి



రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు బీసీల బాంధవుడని ఆ పార్టీ బీసీ విభాగం నాయకులు కొనియాడారు. నామినేటెడ్ పదవుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలపడం ఆహ్వానించదగ్గ విషయమని శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి, మునిరాజా యాదవ్, భాస్కర్, మణి, ఉపేంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాత రూటులో రవితేజ

## మాస్ జాతరపై మాస్ రాజా భారీ ఆశలు..!

రవితేజ పనైపోయిందిరా.. ఒక్క హిట్ కొడితే రెండు మూడు ఫ్లాపులిస్తాడు.. రెమ్యునరేషన్ బాగా ఇస్తే కథ కూడా పట్టించుకోడు..! ఇవే బయట కామన్‌గా మాస్ రాజాపై వచ్చే కామెంట్స్. అందులో నిజం లేదని నిరూపించుకునే పనిలో బిజీ అయ్యారు రవితేజ. మరి దానికోసం మాస్ రాజా ఏం చేస్తున్నాడు..? ఎలాంటి ప్లానింగ్ చేస్తున్నాడు..? గత కొన్నేళ్లుగా రవితేజ వరస విజయాలు అందుకున్న సందర్భాలు తక్కువ.. నిజం చెప్పాలంటే అసలు లేవనే చెప్పాలి. చివరగా 2010లో డాన్ శీను, 2011లో మిరపకాయ్‌తో వరసగా రెండు హిట్స్ ఇచ్చారు రవితేజ. దానికంటే ముందు దుబాయ్ శీను, కృష్ణ.. 2001-02 టైమ్‌లో ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్ లాంటి వరస హిట్స్ ఇచ్చాడు మాస్ రాజా. గత పదేళ్ళులో కేవలం ఒక్క హిట్ ఇస్తే.. రెండు మూడు ఫ్లాపులిచ్చారు రవితేజ. ఈ మధ్య మాస్ రాజా నుంచి వచ్చిన కొన్ని సినిమాలు చూశాక.. కేవలం రెమ్యునరేషన్ కోసమే సినిమాలు ఒప్పుకుంటున్నాడా ఏంటి అనే విమర్శలు ఫ్యాన్స్ నుంచే వచ్చాయి. నాలుగేళ్ళ కింద క్రాక్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టి ఫామ్‌లోకి వచ్చిన రవితేజ.. ఖిలాడీ, రామారావు ఆన్ డ్యూటీతో మళ్లీ ట్రాక్ తప్పారు. రవితేజ అంతే.. ఇక మారడు.. పనైపోయిందనుకుంటున్న తరుణంలో ధమాకాతో రూ.100 కోట్ల క్లబ్బులో చేరిపోయారు. రొటీన్ కంటెంట్‌తోనే వచ్చినా.. మాస్ రాజా ఇమేజ్ బాగా యూజ్ అయింది. ఇక వాల్తేరు వీరయ్య విజయంలో బ్యాక్ బోన్‌లా నిలిచారు రవితేజ. కానీ ఆ వెంటనే మళ్లీ రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు, ఈగల్ సినిమాలతో హ్యాట్రిక్ ఫ్లాపులిచ్చాడు. ప్రయోగాలు తనకు వర్కవుట్ కావని.. మళ్లీ మాస్ కంటెంట్‌పై ఫోకస్ చేసాడు రవితేజ. అది కూడా వర్కవుట్ కాలేదు. హరీష్ శంకర్‌తో చేసిన మిస్టర్ బచ్చన్ దారుణంగా ఫ్లాప్ అయింది. ప్రస్తుతం భాను భోగవరపుతో పూర్తిగా వింటేజ్ లుక్ ఉండేలా మాస్ జాతర సినిమా చేస్తున్నాడు. పైగా ఇది తనకు 75వ సినిమా కావడంతో రవితేజకు చాలా కీలకంగా మారింది. ఫ్యాన్స్ కూడా మాస్ జాతరపై అంచనాలు హై రేంజ్‌లోనే ఉన్నాయి. చిరంజవి విశ్వంభర కారణంగా మాస్ జాతర రిలీజ్ కాస్త ఆలస్యం కావొచ్చన్న టాక్ వినిపిస్తోంది. దీని తర్వాత మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్‌తోనూ ఓ సినిమా ప్లాన్ చేస్తున్నాడు మాస్ రాజా. మొత్తానికి కుర్ర దర్శకులకు ఛాన్సులిస్తూ దూకుసుపోతున్నాడు రవితేజ.

# ప్రేమ, హారర్, కామెడీ అంశాలతో..



మారిశెట్టి అఖిల్ హీరోగా, భానుశ్రీ హీరోయిన్‌గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె. టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై మారిశెట్టి శ్రీకాంత్ నిర్మించే నూతన చిత్రం చిత్రీకరణ ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయంలో చిత్రీకరణ మొదలైంది. టైటిల్ నిర్ణయించాల్సిన ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నిర్మాత నట్టి కుమార్ క్లాప్ నిచ్చారు. ఈ సందర్భంగా నిర్మాత మారిశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ "ఈ చిత్రం షూటింగ్ ఐదు రోజులపాటు జరుగుతుంది. ఇందులో భాగంగా ఒక పాట, ఒక ఫైట్ చిత్రీకరణ జరుపుతాం. ఆ తర్వాత హైదరాబాద్, విశాఖపట్నం, అరకు తదితర ప్రదేశాలలో షూటింగ్ చేస్తాం"అని చెప్పారు. దర్శకుడు శ్రీధన్ మాట్లాడుతూ "ప్రేమకథా చిత్రమిది. హారర్, కామెడీ అంశాలతో వైవిధ్యంగా దీనిని మలచబోతున్నాము"అని అన్నారు.

# స్టార్ హీరోయిన్స్‌ను మించిన రేంజ్

తెలుగులో సినిమాలకు ఎంత క్రేజ్ ఉంటుందో సీరియల్స్ కు కూడా అంతే క్రేజ్ ఉంటుంది. సినిమా హీరోయిన్స్ ఎంత ఫాలోయింగ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోయిన్స్ మాములుగా ఒకొక్క సినిమాకు భారీగా రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. తన క్రేజ్ కు తగ్గట్టుగా రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నారు. అలాగే సీరియల్ యాక్టర్స్ కూడా భారీగా రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. ఇప్పుడు ఓ సీరియల్ నటి హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఒక్క ఎపిసోడ్‌కు రూ.65 లక్షల రెమ్యునరేషన్ తీసుకుంటుంది ఈ చిన్నది. అంతే కాదు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్విస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఓటీటీలు అందుబాటులోకి వచ్చిన తర్వాత తెలుగు సినిమాలు, సీరియల్స్ , సిరీస్ లతో పాటు ఇతర బాషల సీరియల్స్, సిరీస్ లు కూడా మన దగ్గర మంచి క్రేజ్ తెచ్చుకుంటున్నాయి. అలాగే కొరియన్ సిరీస్ లకు కూడా మన దగ్గర మంచి క్రేజ్ ఉంది. చాలా మంది కొరియన్ సిరీస్ కు ఫ్యాన్స్ చాలా మందే ఉన్నారు. వీటిలో నటించిన కొందరు ఆర్టిస్టులు చాలా పాపులర్ అయ్యారు. అలాగే ఓ కొరియన్ స్టార్ కూడా ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకుంది. జున్ జి-హ్యూన్. ఈ బ్యూటీకి చాలా మంది ఫ్యాన్స్ ఉంటారు. 43 ఏళ్ల వయసులోనూ ఈ చిన్నది తన అందంతో కవ్విస్తుంది. మై సాసీ గర్ల్ అనే రొమాంటిక్ కామెడీ సిరీస్ తో క్రేజ్ తెచ్చుకుంది. ఈ చిన్నది మై లవ్ ఫ్రమ్ ది స్టార్, ది లెజెండ్ ఆఫ్ ది బ్లూ సీ, అలాగే నెట్‌ఫ్లిక్స్ సిరీస్ కింగ్‌డమ్, అనేక కొరియర్ డ్రామాలలో నటించింది. ఈ అమ్మడు ఒకొక్క ఎపిసోడ్ కు దాదాపు 99,900 %ఖూణ% అందుకుంటుంది. మన దగ్గర దాదాపు రూ. 65లక్షలు. ఇక ఈ చిన్నదానికి మన దగ్గర కూడా మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది.



# యూత్‌కు పవర్‌ప్యాక్డ్‌గా 'లైలా'



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైలా'. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. విశ్వక్ సేన్ తొలిసారి ఈ సినిమాలో లేడీ గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ఈ అంచనాలను మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో టీమ్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో చాలా గ్రాండియర్‌గా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ "ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. కచ్చితంగా లైలా మిమ్మల్ని బాగా నవ్విస్తుంది. ట్రైలర్ బయటకు వచ్చింది కాబట్టి.. నాకంటే ట్రైలర్ ఎక్కువ మాట్లాడాలని అనుకుంటున్నా. ప్రీరిలీజ్ ఈవెంట్ ఉంది కాబట్టి అక్కడ మాట్లాడుతా. లైలా నుంచి నెక్స్ అటక్ పటక్ సాంగ్ రిలీజ్ అవుతుంది. ఆ సాంగ్ నేనే రాశా. అది కూడా మీకు నచ్చుతుంది. నేను ఈ సినిమాలో లేడీ గెటప్ వేసింది ఎంటర్‌టైన్ చేయడానికి. అందులో భాగంగానే కొన్ని డైలాగ్స్ ఉన్నాయి. యూత్‌కు పవర్‌ప్యాక్డ్‌గా సినిమా ఉంటుంది. ఫిబ్రవరి 14న అందరం థియేటర్లలో కలుద్దాం" అని చెప్పారు. డైరెక్టర్ రామ్ నారాయణ్ మాట్లాడుతూ "లైలా సినిమాలో పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది"అని తెలిపారు. నటి కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ "ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. అందుకే టీజర్, ట్రైలర్‌లో ఎక్కడా చూపించలేదు. కామాక్షి అంటే చాలా ఇంటెన్స్ రోల్స్ చేస్తుందనే మార్క్ ఉంది. ఆ మార్క్‌కు తగ్గట్లే ఇందులో నా పాత్ర ఉంటుంది. ఆ క్రెడిట్ అంతా డైరెక్టర్ రామ్ నారాయణ్‌దే"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సాహు గారపాటి, డ్యాన్స్ మాస్టర్ భాను పాల్గొన్నారు.